నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 20, ఏప్రిల్ 2026 16 పేజీలు



# అర్ధరాత్రి వేళల్లో జేసీబీతో..

# తోడేస్తున్నారు

## అనుమతుల పేరిట అర్ధరాత్రి రవాణా

- యథేచ్ఛగా సాగుతున్న మట్టి తవ్వకాలు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం
- అధికారుల మౌనంతో మరింత రెచ్చిపోతున్న మాఫియా

అడ్డగూడూరు, ప్రభాతవార్త:
మండలంలోని ధర్మారం గ్రామ చెరువు అక్రమ మట్టి తవ్వకాలతో రోజురోజుకూ క్షీణిస్తోంది. పరిమిత అనుమతులను అడ్డం పెట్టుకుని కొందరు గుత్తేదారులు అర్ధరాత్రి వేళల్లో జెసిబీలతో భారీగా తవ్వకాలు జరిపిస్తూ, టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్న దృశ్యాలు స్థానికులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. అధికార యంత్రాంగం కళ్ల ముందే జరుగుతున్న ఈ అక్రమాలపై ఎలాంటి చర్యలు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ చెరువుకు కేవలం పరిమిత స్థాయిలో మట్టి తవ్వకాలకే అనుమతి ఉన్నప్పటికీ, వాస్తవ పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. చెరువు అడుగుభాగాన్ని లోతుగా
తవ్వడంతో పాటు

2 లో..






2 లో..

# ఒకే అధికారి చేతిలో నాలుగు శాఖలు

- ఖాళీ పోస్టులతో కీలక విభాగాలు అందుబాటులో లేని అధికారులు..
- కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న ప్రజా ప్రతినిధులు, ప్రజలు
- యాదాద్రి జిల్లాలో కీలక శాఖలన్నీ ఖాళీలు
- ఇంచార్జి అధికారులే జిల్లా అధిపతులు
- ఒకే అధికారికి రెండేసి జిల్లాలో బాధ్యతలు
- పూర్తిస్థాయి అధికారులను నియమించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం
- ప్రజలకు దొరకని కీలక శాఖ అధికారులు

యాదాద్రి భువనగిరి ,బ్యూరో ప్రభాతవార్త :
జిల్లాలో ప్రభుత్వ పరిపాలన తీవ్ర గందరగోళంలో పడిపోయింది. కీలక శాఖల్లో అధికారుల కొరత ఊహించని స్థాయికి చేరుకోవడంతో ఒకే అధికారి నాలుగు శాఖలను నిర్వహిస్తున్న పరిస్థితి వెలుగులోకి వచ్చింది. మరోవైపు కొందరు అధికారులకు రెండు జిల్లాల అదనపు బాధ్యతలు అప్పగించడం వల్ల జిల్లా యంత్రాంగం పూర్తిగా ఇంచార్జి అధికారుల ఆధీనంలోకి వెళ్లిపోయింది. జిల్లాలో పంచాయతీ రాజ్, సహకార, ఇరిగేషన్, ఎస్సీ ,ఎస్టి ,బీసీ ,మైనార్టీ వెల్ఫేర్ శాఖలు, పౌరసరఫరాల శాఖ, మత్స్య,గణాంకాల , మైనింగ్ , గృహ నిర్మాణ ,గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్







- ప్రభుత్వ చెరువు మట్టి అక్రమంగా తవ్వకం...
- చైన్ మిషన్‌లు, పెద్ద పెద్ద టిప్పర్‌లతో మట్టి తరలింపు
- పట్టించుకోని సంబంధిత శాఖల అధికారులు
- మట్టి తరలింపులో ఎవరి వాటా ఎంత.?
- రాత్రి అయితే విధులకు విరామమా.?

# మట్టి దందా

2 లో..

**చివ్వెంల, (ప్రభాతవార్త) :** చివ్వెంల మండల పరిధిలోని రాజుతండా సమీపంలోని "కా చెరువులో" అర్ధరాత్రి మట్టి దందా జోరుగా సాగుతోంది. చైన్ మిషన్‌లు, 10 టిప్పర్‌లతో భారీ స్థాయిలో మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. గత వారం రోజులుగా రాత్రి 9 గంటల నుండి తెల్లవారుజాము 4 గంటల వరకు ఈ తవ్వకాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ఈ వాహనాలు చివ్వెంల గ్రామంలోని ప్రధాన రహదారులపై నిరంతరం తిరిగే టిప్పర్‌ల కారణంగా రోడ్లు దెబ్బతింటున్నాయి. వాహనాల వల్ల ఎగిసే దుమ్ముతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు శ్వాస సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంలో ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారుల పాత్రపై గ్రామ ప్రజల్లో తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

మండల,డివిజన్ స్థాయి అధికారుల ప్రమేయంతోనే ఈ మట్టి దందా 10 టిప్పర్ లు, 100 ట్రిప్పులు గా మట్టి తరలిపింపు కొనసాగుతుంది.అనుమతులు లేకుండా ఇంత భారీ స్థాయిలో తవ్వకాలు జరుగుతున్నా ఎక్కడా అడ్డుకట్ట పడకపోవడం సంబంధిత శాఖ అధికారుల పాత్ర పై ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గ్రామస్తులు, రైతులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఒక శాఖపై మరొక శాఖ బాధ్యతను మళ్లించుకుంటూ వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటివరకు ఎవరూ ఫీల్డ్‌కు వచ్చి పరిశీలించి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని చెబుతున్నారు. దీంతో అక్రమ మట్టి తరలింపు నిర్భయంగా కొనసాగుతోంది. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, రాత్రి వేళల్లో అక్రమ తవ్వకాలపై ఫిర్యాదు చేసిన వారిపైనే కొందరు అధికారులు

# అర్ధరాత్రి వేళల్లో జెసిబితో తోడేస్తున్న వ్యాపారులు

మొదటి పేజీ తరువాయి..



విస్తీర్ణాన్ని కూడా పెంచుతూ యథేచ్ఛగా మట్టిని తీసుకెళ్తున్నారు. దీంతో చెరువు సహజ నిర్మాణం పూర్తిగా మారిపోతోందని, భవిష్యత్తులో వర్షాకాలంలో నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా తగ్గే ప్రమాదం ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. అక్రమ రవాణా కూడా ఇదే స్థాయిలో కొనసాగుతోంది. రాత్రింబవళ్లు తేడా లేకుండా టిప్పర్లు చెరువులోకి ప్రవేశించి మట్టిని లోడ్ చేసుకుని బయటకు వెళ్తున్నాయి. అనుమతి పొందిన ప్రాంతానికి కాకుండా ఇతర ప్రాంతాలకు కూడా మట్టి తరలిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతి లేని వాహనాలు, నంబర్ ప్లేట్లు లేని టిప్పర్లు కూడా వినియోగిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఒక్కో టిప్పర్‌కు రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు వసూలు చేస్తూ రోజుకు లక్షల్లో అక్రమ లావాదేవీలు జరుగుతున్నాయని సమాచారం. ఈ అక్రమ తవ్వకాల వెనుక పలుకుబడి కలిగిన కొంతమంది నేతలు మద్దతు ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు గుత్తేదారులు అధికారులతో కుమ్మక్కై పెద్ద ఎత్తున లాభాలు ఆర్జిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు కేవలం పరిశీలనలకే పరిమితమై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల అక్రమార్కులు మరింత ధైర్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణ పరంగా కూడా ఈ తవ్వకాలు తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయి. చెరువు అడుగు భాగం అధికంగా తవ్వడం వల్ల భూగర్భ జలాల స్థాయి దెబ్బతినే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చెరువు పరిసర ప్రాంతాల్లో భూమి స్థిరత్వం కోల్పోయి, భవిష్యత్తులో భూకంపాలాంటి చిన్న కంపనలకే పగుళ్లు వచ్చే ప్రమాదం ఉందని సూచిస్తున్నారు. అలాగే, వర్షాకాలంలో చెరువు గట్టులు బలహీనపడి చెరువు కూలిపోయే ప్రమాదం కూడా ఉందని అంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే సంబంధిత రెవెన్యూ, మైనింగ్, పంచాయతీ అధికారులు జోక్యం చేసుకుని అక్రమ మట్టి తవ్వకాలను పూర్తిగా నిలిపివేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# ఒకే అధికారి చేతిలో నాలుగు శాఖలు..

మొదటి పేజీ తరువాయి..

ఇంజనీరింగ్ విభాగం, జల వనరుల ,సహకార శాఖలు వంటి కీలక విభాగాల్లో ప్రధాన పోస్టులు ఖాళీగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఖాళీలను భర్తీ చేయకుండా తాత్కాలికంగా ఇంచార్జి అధికారులతో వ్యవస్థను నడపడం వల్ల నిర్ణయాల ప్రక్రియ దాదాపు స్తంభించింది. ఫైళ్లు కార్యాలయాల్లో పేరుకుపోతుండగా, ప్రజల సమస్యలు నెలల తరబడి పెండింగ్‌లోనే ఉండిపోతున్నాయి. ఒకే అధికారి రెండు నుంచి నాలుగు శాఖలను పర్యవేక్షి ంచాల్సి రావడం వల్ల ప్రతి శాఖపై సరైన దృష్టి పడటం లేదు. జిల్లా కేంద్రంలో కూడా అధికారులు అందుబాటులో లేకపోవడంతో మండల స్థాయి సమస్యలు పరిష్కారం కాకపోవడం తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని వెల్ఫేర్, మైనింగ్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, గృహ నిర్మాణ, మత్స్య శాఖల్లో రోజురోజుకీ సమస్యలు పెరిగిపోతున్నాయన్న ఆరోపణ సైతం లేకపోలేదు. రెండు జిల్లాలకు ఒకే అధికారి బాధ్యతలు నిర్వహించడం మరింత గందరగోళానికి కారణమవుతోంది. ఒక జిల్లాలో సమీక్షా సమావేశాలు, అధికారిక కార్యక్రమాలు ఉంటే మరో జిల్లాలో ఫైళ్లు నిలిచిపోతున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో కూడా అధికారులు వెంటనే స్పందించలేకపోవడం వల్ల ప్రజలకు ఇబ్బందులు మరింత పెరుగుతున్నాయి. ఇంచార్జి అధికారుల వ్యవస్థ కారణంగా బాధ్యతలపై స్పష్టత లేకపోవడం కూడా ప్రధాన సమస్యగా మారింది. పూర్తి స్థాయి అధికారుల మాదిరిగా నిర్ణయాలు తీసుకునే అధికారాలు లేకపోవడంతో కీలక ఫైళ్లపై ఆలస్యం జరుగుతోంది. దీంతో అభివృద్ధి పనులు మందగించి, ప్రభుత్వ పథకాల అమలు సరిగా జరగడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఖజానాకు ఆర్థిక వనరులను తెచ్చిపెడుతున్న మైనింగ్, ఎక్సైజ్ శాఖల కు సైతం ఇంచార్జి అధికారులే బాధ్యతలు నిర్వహిస్తుండడం గమనార్హం. భూగర్భ జల వనరుల,హౌసింగ్, మైనింగ్ , పంచాయతీరాజ్ ఇంజనీర్ విభాగం శాఖల అధికారులను కలవడానికి పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని పలువురు ప్రజా ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఖాళీ పోస్టులను భర్తీ చేయడంలో నిరక్ష ్యంల్ల వహిస్తోందన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. పరిపాలనలో సమర్థత లేకపోవడం వల్ల జిల్లా అభివృద్ధి దెబ్బతింటోందని ప్రజా ప్రతినిధులు, సామాజిక సంస్థలు మండిపడుతున్నాయి. తక్షణమే ఖాళీలను భర్తీ చేసి ప్రతి శాఖకు పూర్తి స్థాయి అధికారులను నియమించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రజల సహనానికి కూడా హద్దులు ఉన్నాయని, సమస్యలు పరిష్కారం కాకపోతే ఆందోళనలు తప్పవని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. కీలక శాఖల జిల్లా అధిపతులందరు ఇంచార్జి లే....యాదాద్రి భువనగిరి జిల్లాలో జిల్లా స్థాయి కీలక శాఖల అధిపతులన్నీ ఇంచార్జి శాఖల అధికారుల పర్యవేక్షణ కొనసాగుతున్నాయి. గత కొంతకాలంగా పూర్తిస్థాయి అధికారులు లేకపోవడంతో కొన్ని శాఖల అధికారులు ఇతర జిల్లాల నుండి వచ్చి విధులు నిర్వహించాల్సి న దుస్థితి నెలకొన్నది. జిల్లాలో ఉపాధి కల్పన అధికారిగా పనిచేస్తున్న సాహితి నాలుగు కీలక శాఖలకు బాధ్యతను నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఆమె జనగామ జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ గా అదనపు బాధ్యతలు నిర్వహించడంతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లాలో బీసీ సంక్షేమ జిల్లా అధికారిగా ,ఎస్సీ సంక్షేమ జిల్లా అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జిల్లా మైనింగ్ అధికారిగా విధులు నిర్వహించిన అసిస్టెంట్ డైరెక్టర్ రాఘవరెడ్డిని కరీంనగర్ కు డిప్యూటేషన్ పై పంపించగా జిల్లాలో సహాయ జియాలజీస్టు అధికారిగా పనిచేస్తున్న రవికుమార్ జిల్లా మైనింగ్ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ విభాగంలో ఉన్నతమైన పోస్ట్ అయిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అధికారి లేక గత కొన్ని సంవత్సరాలుగా ఆ శాఖలో పనిచేసే కిందిస్థాయి అధికారి పర్యవేక్షణలోనే విధులు నిర్వహించాల్సి న దుస్థితి నెలకొన్నది. ఇది ఇలా ఉండగా జిల్లా ఔషధ నియంత్రణ అధికారి ఇటీవల హైదరబాద్ కు బదిలీ కాగా ఆ స్థానంలో జనగామ జిల్లా అధికారి బాలకృష్ణ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన సైదులు తర్వాత ఆయన స్థానంలో ఏఈఎస్ విష్ణుమూర్తి పదవి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జిల్లా పంచాయతీ అధికారిగా విధులు నిర్వహించిన సునంద హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ బదిలీ కాగా ఆమె స్థానంలో జడ్పి ఇంచార్జి డిప్యూటీ సీఈఓ గా విధులు నిర్వహించిన విష్ణువర్ధన్ రెడ్డి అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల పదోన్నతి పై సూర్యాపేట డిఆర్డిఓగా బదిలీ అయ్యారు .ప్రస్తుతం డీపీఓగా బాధ్యతలను ఆ శాఖలో పనిచేసే డి ఎల్ పి ఓ కు అదనపు బాధ్యతలు అప్పగించారు. జిల్లా మత్స్యశాఖ అధికారిగా విధులను నిర్వహిస్తున్న రాజారాం సైతం నల్గొండ జిల్లా మత్స్యశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు .జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తు మందడి ఉపేందర్ రెడ్డి బదిలీ అయిన తర్వాత ఆ శాఖలో సహాయ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న టీ .నాగిరెడ్డికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. అదే అధికారి గిరిజన సంక్షేమ శాఖ అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహించాల్సి న పరిస్థితి నెలకొన్నది. భూగర్భ జల వనరుల శాఖ జిల్లా అధికారి పోస్టు ఖాళీగా ఉండడంతో ప్రస్తుతం హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ గా పనిచేస్తున్న జ్యోతి కుమార్ ఇక్కడ డిప్యూటేషన్ పై బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జిల్లా సహకార అధికారిగా పనిచేసిన శ్రీధర్ పదవి విరమణ పొందిన తర్వాత జనగామ జిల్లా సహకార అధికారి మురళి రమణ యాదాద్రి జిల్లా డిసిఒ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జిల్లా ఉద్యానవన అధికారిగా విధులు నిర్వహిస్తున్న సుభాషిని బదిలీపై వెళ్లడంతో అప్పటినుంచి ఈ పోస్ట్ భర్తీ చేయకుండా హార్టికల్చర్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఏ మాధవి ఆ శాఖ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గృహ నిర్మాణ శాఖలో పనిచేసే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఇటీవల పదవి విరమణ చేయడంతో ఆయన స్థానంలో డిఇఇ గా విధులు నిర్వహిస్తున్న అధికారికి అదనపు బాధ్యతలు అప్పగించారు. అదే పౌరసరఫరాల సంస్థ అధికారిని ఇటీవల బదిలీపై వెళ్లడంతో ఆమె స్థానంలో ఆ శాఖలలో పని చేసే ఏఎస్ఓ కు అదనపు బాధ్యతలు అప్పగించారు. జిల్లా గణాంకాల అధికారి ఇటీవల పదవి విరమణ చేయడంతో ఆయన స్థానంలో జనగామ జిల్లాలో జిల్లా గణాంకాల అధికారిగా విధులు నిర్వహిస్తున్న అధికారికి యాదాద్రి జిల్లా గణాంకాల అధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టారు.



# మట్టి దందా...

మొదటి పేజీ తరువాయి..


మేము రాత్రిళ్లు కూడా పనిచేయాలా? మాకు విశ్రాంతి లేదా?” అంటూ నిరక్ష ్యంగా స్పందించినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. రాత్రి అయితే విధులకు విరామమేనా.! ప్రభుత్వ భూములు, ఆస్తులు కాపాల్సి న బాధ్యత అధికారులపై లేదా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. చెరువుల నుంచి మట్టిని అక్రమంగా తరలించడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోంది. చెరువు సహజ ఆకృతి మారిపోవడంతో వర్షాకాలంలో నీటి నిల్వ సామర్థ్యం తగ్గే ప్రమాదం ఉంది. దీని ప్రభావం నేరుగా రైతులపై పడుతూ భూగర్భ జలాల స్థాయి తగ్గడం, బోర్లు ఎండిపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని వారు చెబుతున్నారు. చెరువులు నీటి వనరులుగా కాకుండా మట్టి వ్యాపారానికి కేంద్రాలుగా మారిపోతున్నాయి. ఇది సాగు వ్యవస్థపై దీర్ఘకాలిక ప్రభావం చూపుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా, ప్రభుత్వానికి కూడా భారీగా ఆదాయ నష్టం జరుగుతోంది. అక్రమంగా మట్టి తరలించడం వల్ల ప్రభుత్వానికి రాయల్టీలు, పన్నులు పూర్తిగా తప్పించుకుంటున్నారు. ఇది ప్రభుత్వానికి కోట్ల రూపాయల నష్టం కలిగిస్తున్నప్పటికీ, అధికారులు మట్టి మాఫియాకు సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాత్రి వేళల్లో గ్రామ వీధుల్లో భారీ వాహనాలు సంచరించడం వల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతోంది. రహదారులు దెబ్బతింటున్నాయి. గ్రామంలో రాత్రి ప్రశాంతత లేకుండా పోయిందని ప్రజలు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో మట్టి మాఫియాపై తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

ఈ విషయంపై ఇరిగేషన్ డి.ఈ శ్రీనివాసరావు ను వివరణ కోరగా, చెరువులో మట్టి తవ్వుతున్నారన్న విషయం మా దృష్టికి వచ్చింది. వారు మట్టి తవ్వుతున్న సమయంలో మేము అక్కడికి వెళ్ళలేము. మేము అక్కడికి వెల్లిన సమయంలో వారు ఉండటం లేదు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే వాహనాల నెంబర్ లు, డ్రైవర్ వివరాలతో ఫిర్యాదు చేయాలని చెప్తున్నారు. మట్టి తవ్వి తరలిస్తున్న వ్యక్తులెవరో మాకు తెలియకపోవడంతో ఏం చేయలేని పరిస్థితి. ఇప్పటికే మా వర్క్ ఇన్స్పెక్టర్ కి చెప్పాము. మట్టి తరలిస్తున్న వ్యక్తులు దొరికితే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటాం.

# అజయ్‌కి జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన కేసీఆర్,కేటీఆర్

## కుమారుడుతో కలిసి కెసిఆర్,కేటీఆర్ లను ని కలిసిన మాజీ మంత్రి పువ్వాడ..

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త



మాజీ మంత్రి, పువ్వాడ అజయ్ కుమార్ ఆదివారం తన జన్మదినం సందర్బంగా తెలంగాణ తొలి ముఖ్య మంత్రి, బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్ ని, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని మర్యాద పూర్వకంగా కలిసి కేసీఆర్ కేటీఆర్ ల ఆశీస్సులు పొందారు. అజయ్ కి వారు జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్బంగా పువ్వాడ అజయ్ కుమార్ వారికి ధన్యవాదములు తెలిపారు. తనతో పాటు తనయుడు నయన్ రాజ్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


కట్టంగూర్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త,



మండల కేంద్రంలోని సాందీపని ఉన్నత పాఠశాలలో 200910 విద్యా సంవత్సరం లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరపుకున్నారు. 16 సంవత్సరాల తర్వాత కలిసిన మిత్రులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సరదాగా గడిపారు. ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమకు చదువు చెప్పిన అప్పటి ఉపాధ్యాయులకు శాలువా కప్పి మెమెంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అలనాటి కరస్పాండెంట్ రెడ్డిపల్లి సాగర్, హెచ్ఎం పోగుల రాములు, రెడ్డిపల్లి లక్ష్మి, మద్దెల పద్మ, కళమ్మ, రెడ్డిపల్లి శంకర్, శంకర్ రెడ్డి, సలీమా, కళావతి, పటేల్ నర్సిరెడ్డి, తండు భిక్షం, గట్టిగొర్ల యాదగిరి, నర్సింగు క్రిష్టయ్య, పూర్వ విద్యార్థులు నాగోజు శివ, మద్దెల శివకుమార్, ఐతగోని శివ, పోగుల సాయికుమార్, చౌగోని శ్రీకాంత్, రాచకొండ నాగేష్, మహమ్మద్ జావీద్, నాగోజు శివ, ఏలూక సైదులు, ముషం వినోద్, మద్దెల శివ, చింతల వేణుగోపాల్ రెడ్డి, మాచర్ల శివ, పొడిచేటి మహేష్, కొంపెల్లి శ్రీకాంత్, యరకాల జగన్, చిలకమరి శివ గణేష్, వెంకటేష్, కోమానబోయిన మహాలక్ష్మి, మదగోని మమత, బంటు విద్య, పల్లె ఉమా మహేశ్వరీ, వనం మహేశ్వరీ, పొడిచేటి జ్యోతి, పొడిచేటి రమాదేవి, లోకాసాని లావణ్య, పర్నె మమత ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దైద రవీందర్

కట్టంగూర్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త,



కట్టంగూర్ మండల కేంద్రంలోని మీర్ సాహెబ్ గూడెం గ్రామానికి చెందిన చింతల జనపరెడ్డి రాములమ్మ కుమారుడైన చింతల రాజశేఖర్ రెడ్డి వివాహ మహోత్సవానికి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దైద సుందరయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు దైద రవీందర్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన వెంట నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, కట్టంగూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెరుకు యాదగిరి, చింతల కొండల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీను, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## దరువు జాతను విజయవంతం చేయాలి

గరిడేపల్లి,ఏప్రిల్ 19, ప్రభాతవార్త :



ఈనెల 20వ తారీకు హైదరాబాద్, రవీంద్ర భారతిలో జరిగే దరువు జాతర ను విజయవంతం చేయాలని డప్పు కళాకారుడు, సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం డైరెక్టర్ అమరవరపు సతీష్ అన్నారు. తెలంగాణ ఉద్యమం నుండి మొదలు కొని నాటి నుండి ఎన్నో ప్రజా ఉద్యమాలు చేసిన ఘనత దరువు ఎల్లన్న, దరువు అంజన్న ఆధ్వర్యంలో దరువు వేదికను స్థాపించి నేటికీ 25సంవత్సరాలు సందర్బంగా వీరులారా వందనం విద్యార్థి అమరులారా వందనం వీడియో పాటను కూడా విడుదల చేయడం జరుగుతుందని కావున ఉద్యమకారులు, ఉద్యమ కళాకారులూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ దరువు ఎల్లన్న, దరువు అంజన్న కు అందరు మద్దతు నిలవాలని కోరారు. కార్యక్రమంలో వీరబాబు, శోభన్, సాయి, నాగమణి, కల్పనా, రాణి, స్వరూప, అనురాధ, సుజాత, భువన, అపర్ణ, గంగ, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## మేడే ఉత్సవాలను గ్రామ గ్రామాన నిర్వహించాలి

కట్టంగూర్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త,



మేడే ఉత్సవాలను గ్రామ గ్రామాన జరపాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెంజర్ల సైదులు పిలుపునిచ్చారు. కలీమెర గ్రామంలో భవ నిర్మాణ కార్మిక సంఘం గ్రామ కమిటీ సమావేశమునకు హాజరై మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా అన్ని రంగాల కార్మికులు మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. కార్మిక హక్కుల కోసం రక్తం చిందించి ప్రాణాలను అర్పించిన అమరుల త్యాగాల స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలపై సంగటిత ఉద్యమాలు నిర్మించాలని అదే స్ఫూర్తితో ఈ ఉత్సవాల్లో సమస్త కార్మికులోకం పాల్గొని జయప్రదం చేయాలని వీధి వీధినా అరుణపతాకాలతో ముస్తాబు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భువన నిర్మాణ కార్మిక సంఘం కట్టంగూరు మండల అధ్యక్షులు కత్తుల శంకర్, ఉపాధ్యక్షులు గద్దపాటి ఎల్లయ్య, సహాయ కార్యదర్శి ఏరు చంద్రయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు యాదయ్య, మారయ్య, రమేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లింగామంతుల స్వామి (గంగా దేవి) పండుగకు ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఆహ్వానం

నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 19



నార్కట్‌పల్లి పట్టణంలో జరగనున్న శ్రీ లింగామంతుల స్వామి (గంగా దేవి) పండుగకు నకిరేకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ వేముల వీరేశంను ఆహ్వానించారు. స్థానిక నాయకులు కలిసి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నార్కట్‌పల్లి పెద్ద గొల్ల జెనిగ కనకయ్య యాదవ్, సారె గొల్ల దుబ్బాక నరేష్ యాదవ్, కమిటీ సభ్యులు జెనిగ బిక్షం యాదవ్, రేముడాల సత్తయ్య యాదవ్, నార్కట్‌పల్లి వార్డ్ సభ్యులు మట్టిపల్లి శ్రీనివాస్ యాదవ్, కాసం మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలికి నివాళులు అర్పించిన నాయకులు

నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 19



మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బొంగు లింగయ్య మాతృమూర్తి పార్వతమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ కొండూరు శంకర్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి ఆమె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో వార్డు సభ్యులు చిక్కుల లింగస్వామి, మాధగోని అశోక్, మేడి రవి, సీనియర్ నాయకులు సూర ముత్యాలు, చిక్కుళ్ళ శంకరయ్య, చిక్కుల యాదగిరి, దండు శంకర్, మేడి బాలు, కోషిక గిరీశం, బోయపల్లి సాయికుమార్, బోయపల్లి శివ తదితరులున్నారు.




## ట్రాక్టర్ ఢీకొని యువకుడు మృతి

. మరొకరికి తీవ్ర గాయాలు.





**సూర్యాపేట రూరల్, ఏప్రిల్ 19 (ప్రభాతవార్త):** సూర్యాపేట రూరల్ పరిధిలోని కాసరాబాద్ రోడ్డుపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు అక్కడిక్కడే మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాసరాబాద్ గ్రామానికి చెందిన కొల్లు సందీప్ (28), తన సహచరుడితో కలిసి కరెంటు పని ముగించుకొని ఇంటికి వెళ్తుండగా, కుసుమవారిగూడెం వెల్డింగ్ షాప్ సమీపంలో వడ్ల లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్ (టీఎస్ 29 టీబీ 5618) ను వెనకనుండి ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో సందీప్ అక్కడికక్కడే మృతి చెందగా, అతనితో ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుడికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు. గాయపడిన వ్యక్తిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. డెడ్ బాడీని పోస్ట్ మార్టం కోసం సూర్యాపేట ప్రభుత్వ మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న రూరల్ పోలీస్ లు దర్యాప్తు చేస్తున్నారు.

## పదవీ విరమణ సందర్భంగా స్వామివారి దర్శనం

### - ఆశీస్సులు పొందిన డిప్యూటీ ఈఈ



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 19** నల్గొండ జిల్లా హాలియా పంచాయతీరాజ్ సబ్‌డివిజన్‌కు చెందిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తోట రామాంజనేయులు సంధ్యారాణి దంపతులు పదకేంద్రంలోని శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. తన సేవా కాలం ముగిసిన సందర్భంగా దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, ఇంతకాలం నిర్వర్తించిన ఉద్యోగ ధర్మానికి కృతజ్ఞతగా స్వామివారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. భవిష్యత్తులో కూడా అందరికీ స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ కార్యవర్గ సభ్యులతో కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు అర్చకులు వేదాశిస్సులు అందించారు. ఆలయ అభివృద్ధికి ఆయన అందించిన సేవలను సహాయ సహకారాలు ఉండాలని కోరారు. ఆయనతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో దోసపాటి ప్రసాద్ విశాల్ లక్ష్మి, ఐత రాజు రమేష్, దోసపాటి రఘు, సామ కొండల్ రెడ్డి, దాచేపల్లి రవి, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోమటిరెడ్డి కి వినతి

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 19** కాంచీ పీఠం ధర్మాధికారి అరవింద్ సుబ్రహ్మణ్యం రాష్ట్ర రోడ్డు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని గోపులాయిపల్లి కొండపై ఉన్న శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో కాంచీ పీఠానికి సంబంధించిన అంశాలపై మంత్రి కి వినతిపత్రాన్ని సమర్పించారు. దేవాలయంలో కాంచీ పీఠానికి సంబంధించి హక్కులు, నిర్వహణ మరియు అభివృద్ధి అంశాలపై తమ అభ్యర్థనను వివరించారు. మంత్రి వినతిపత్రాన్ని స్వీకరించి, సంబంధిత విషయాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

## చల్లూరు క్రషర్ పై లోకాయుక్తలో ఫిర్యాదు

రాజాపేట ఏప్రిల్ 19 ప్రభాతవా రాజాపేట మండలం చల్లూరు రెవెన్యూ పరిధిలోని క్రషర్ పై శ్రీనివాస్ అనే వ్యక్తి లోకాయుక్తలో ఇటీవల ఫిర్యాదు చేశారు. ఇలాంటి అనుమతులు లేని అక్రమాలతో క్రషర్ కొనసాగిందని వివరాలతో పాటు సంబంధిత జిరాక్స్ లను జతపరిచి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు

## వడదెబ్బ తగిలి వ్యక్తి మృతి

**రాజాపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**



రాజాపేట మండలం పాముకుంట గ్రామానికి చెందిన లింగాల దేవదాస్ (38) వడదెబ్బ కు గురై ఆదివారం మృతి చెందాడు. పాముకుంట గ్రామానికి చెందిన వెంకటాపురం రమేష్ అనే వ్యక్తి తెలిపిన వివరాల ప్రకారం ఆల్వాల్ లో సెంట్రింగ్ పని చేస్తున్న సమయంలో అకస్మాత్తుగా కుప్పకూలిపోవడంతో చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో ఆయన మృతి చెందినట్లు చెప్పారు. వడదెబ్బ కారణంగానే దేవదాస్ మృతి చెందాడని రమేష్ చెప్పారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఆల్వాల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు దేవదాసు కు భార్య లాస్య, ఇద్దరు కుమార్తెలు లౌక్య, నిత్యశ్రీ లు ఉన్నారు. కూలి పని చేసుకునే దేవదాస్ వడదెబ్బకు మృతి చెందడంతో కుటుంబం వీధిన పడిందని ప్రభుత్వం ఆదుకోవాలని రమేష్ కోరారు.

## శివాలయ నిర్మాణ కమిటీ ఏర్పాటు



**మోటకొండూర్, ఏప్రిల్ 19, ప్రభాత వార్త:**

మండలంలోని తేర్యాల గ్రామంలో శిథిలావస్థలో ఉన్న శివాలయం నిర్మాణం కోసం నూతన కమిటీ ఏర్పాటుచేశారు.గౌరవ అధ్య క్షులు సర్పంచ్ మంత్రి లత,అధ్యక్షు లుమంత్రి స్వామి ఉపాధ్యక్షులు ఎం. సిద్దిరాములు,డి.మల్లారెడ్డి.ప్రధాన కార్యదర్శి సామ భూపాల్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి బి.ముత్యాలు,కోశాధికారిబాజ బాల కృష్ణ,గౌరవసలహాదా రులుగా మంత్ర శ్రీశై లం,దొంతిరి నర్సిం హారెడ్డి, భూరెడ్డి రవీందర్ రెడ్డి,సామ తిర్మల్ రెడ్డి,గంట రాఘవరె డ్డి,గంగుల వెంకట్ రెడ్డి,పంజాల బాలరా జు,కంచర్ల శ్రీకాంత్,బొంగు సురేష్,ఇంద్రాల శ్రీను, గంగుల రవీందర్ రెడ్డి మరియు 15 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## దళితుల వాడల్లో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలి



**తుర్కపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**

దళితుల వాడల్లో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని 6, 7వ దళిత వాడలను పరిశీలించారు

.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 20 సంవత్సరాల క్రితం సిసి రోడ్డు నిర్మాణం చేసి మోరీలను మరిచిన ప్రభుత్వాలు, స్థానిక ప్రజాప్రతినిధులు అని అన్నారు. ప్రతి ఇంటి నుండి వేస్టేజ్ నీరు రోడ్డుపైకి రావడంతో దుర్వాసన వెదజల్లుతూ సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు వస్తున్నాయని అన్నారు. వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో కొక్కొండ లింగయ్య, తలారి మాతయ్య ,గడ్డమీది నరసింహా, ఆవుల కలమ్మ, బిచ్చుల సంతోష్, ఆవుల మహేష్ ,తలారి భాను, అంజమ్మ, భారతమ్మ, లక్ష్మీ, జయమ్మ ,నరసమ్మ, మాధవి, సుగుణమ్మ, బాలమని పాల్గొన్నారు

## బాటసారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు




**మునగాల, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :**

బాట సారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఉపకరిస్తాయని కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి వేనపల్లి వీరబాబు అన్నారు.మండలపరిధిలోని వెంకట్రాంపురం గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ రహదారి పక్కన ఉన్న ఎస్ఎం పేట గ్రామంలో ఆదివారం చలి వేంద్రం ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయల వెంకట నాగేశ్వరావు జ్ఞాపకార్థం వారి కుమారులు రాయల సతీష్,సాయికుమార్ ఆధ్వర్యంలో ఈ చలి వేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేసవి తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో జాతీయ రహదారి వెంట ప్రయాణించే వాహనదారులు, బాటసారులు దాహార్తి తీర్చుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలిశెట్టి బుచ్చి పాపయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోతు స లక్య నాయక్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు, ఎస్ ఎం పేట వార్డు సభ్యులు రాయల సాయికుమార్, మాజీ వార్డు సభ్యులు కోలా వెంకటేశ్వర్లు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బెల్లంకొండ రామారావు, మొక్క నాగరాజు, కోలా నరసయ్య, మందపల్లి నారాయణరావు, మేడం రాజు, రాయల వెంకట నరసమ్మ, లొడంగి సాయి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా మేదరమెట్ల

**మునగాల, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శిగా మేదరమెట్ల వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం సూర్యాపేట జిల్లా పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా మూడవ మహాసభల్లో తనను సూర్యాపేట జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. గతంలో కొక్కిరేణి లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ గా, కొక్కిరేణి పిఎసిఎస్ చైర్మన్ గా సుదీర్ఘకాలం పనిచేస్తూ మండలంలోని రైతాంగ సమస్యల పరిష్కారం కోసం అనేక ప్రజాఉద్యమాలలో ప్రత్యక్షంగా పాల్గొంటూ రైతు సంఘం బలోపేతం కోసం పనిచేస్తున్న తనను జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్న రైతు సంఘం ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నిర్వహించే రైతాంగ ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ క్షేత్రస్థాయిలో రైతుల్ని సమీకరించి రైతు పండించినపంటకుగిట్టుబాటు ధర కోసం, కనీసం మద్దతు ధర కోసం, పెండింగ్లో ఉన్న బస్తాకు 500రూపాయలబోనస్ నిధుల విడుదల కోసం, రైతు బంధు, రైతు బీమా తదితర అంశాలపై ఉద్యమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతానని తెలిపారు.

## వైభవంగా శ్రీ పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం



**తుర్కపల్లి ,ఏప్రిల్ 19 ప్రభాతవార్త**

కొండాపురం గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఐదవ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం శ్రీ పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒగ్గు పూజారులు అమ్మవారి కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త కోల ఆంజనేయులు ,సర్పంచ్ శివరాత్రి లావణ్య జహంగీర్,ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు లింగాల సత్యం, ఉపసర్పంచ్ గోనె జహంగీర్, గ్రామస్తులు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు




## మండల స్థాయి కబడ్డీ పోటీలు

**నడిగూడెం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :**



కత్రం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 20, 21 తేదీలలో మండల కేంద్రమైన నడిగూడెంలో మండల స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు మండల స్థాయి క్రీడల ఇంచార్జ్ పాతకోట్ల ప్రకాష్ తెలిపారు. కోదాడలో మే 4, 5 తేదీలలో జరగబోయే నియోజకవర్గస్థాయి కబడ్డీ పోటీలకు ముందుగా మండల స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డు ని తీసుకొని రావాలన్నారు. ఈ క్రీడలు సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు క్రీడల్లో పాల్గొనాలనుకున్న జట్లు మొబైల్ నెంబర్లు 99129 67894, 6303560316 లకు సంప్రదించాలన్నారు. అదేవిధంగా కత్రం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు వారి సహకారంతో రన్ ఫర్ డ్రగ్ ఫ్రీ కోదాడ అనే నినాదంతో మే 2న ఉదయం ఐదు గంటలకు 5 కె రన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాల్గొని క్రీడాకారులు ఏప్రిల్ 30 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు పేరెల్లి కోటి, ప్రధాన కార్యదర్శి కరుణాకర్ పాల్గొన్నారు.

## మండలంలో ముమ్మరంగా ఉపాధి పనులు

**నడిగూడెం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :**



మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సీజన్ కావడంతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ముందుగానే పనులు గుర్తించి అందుకు అనుగుణంగా పనులు చేపడుతున్నారు. ప్రణాళికలను రూపొందించి పనులు చేపట్టేందుకు శ్రీకారం చుట్టారు. మండలంలో ని 16 గ్రామాలలో పనులు కొనసాగుతున్నాయి. గ్రామాల్లో లింకు రోడ్ల నిర్మాణం, కంపచెట్ల తొలగింపు, డొంక రోడ్ల మరమ్మతులు, పంట కాలువల పూడికతీత పనులు జరుగుతున్నాయి. మరుగుదొడ్ల నిర్మాణం ఇంకుడు గుంతల నిర్మాణము జరుగుతున్నాయి. పనులకు హాజరయ్యే కూలీలను రెండుసార్లు ఫోటోలు తీయాలంటే ఇబ్బందిగా మారింది. ఉదయం 6 గంటలకు పనికి హాజరుకాగానే ఒక ఫోటో తీయాలి. నాలుగు గంటల తర్వాత ఉదయం 10 గంటల సమయంలో పని పూర్తి చేసుకుని వెళ్లేటప్పుడు మరొక ఫోటో తీయాల్సి ఉంటుంది. పనులు జరిగే ప్రాంతంలోనే ఈ ఫోటోలు తీయాలంటే ఇబ్బంది అవుతుందని సిబ్బంది అంటున్నారు. రెండుసార్లు ఫోటోలు తీయకపోతే కూలీలకు వేతనాలు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ఈ క్రమంలోనే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 20, 21 తేదీలలో అన్ని మండల పరిషత్తు కార్యాలయాల ముందు సమస్యలు పరిష్కరించాలని ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. సంవత్సరంలో 200 రోజులు పని దినాలు కల్పించాలని రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని ఉపాధి కూలీలు డిమాండ్ చేస్తున్నారు.

## నేడు రెండో విడత రైతు భరోసా

**నడిగూడెం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :**

రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రెండో విడత రైతు భరోసా నిధులను ప్రభుత్వం ఈనెల 20 నుంచి రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. మొదటి విడత రైతు భరోసా నిధులు మార్చి 23న రైతుల ఖాతాల్లో జమ చేయడం ప్రారంభించారు. ఒకఎకరం సరిపడే పెట్టుబడి సాయాన్ని ముందుగా మొదటి విడతలో అందజేశారు. ఇక రెండవ విడత నేడు భూపాలపల్లి జిల్లా కాటారంలో జరిగే బహిరంగ సభలో ముఖ్యమంత్రి నిధులను విడుదల చేస్తారు. ఎకరానికి 6000 రూపాయలు చొప్పున నేరుగా రైతుల ఖాతాల్లో రైతు భరోసా కింద జమ కానున్నాయి. రెండవ విడత పూర్తి చేసిన తర్వాత మూడో విడత రైతు భరోసా పెట్టుబడి సాయంరైతుల ఖాతాల్లో జమచేసేందుకు ప్రభుత్వంచర్యలు తీసుకుంటుంది.

# ఇళ్ల లెక్క తేలనుంది! ఇళ్ల సర్వే, ఆ తర్వాత జనాభా లెక్కింపు

**26 నుంచి స్వీయగణన నమోదుకు అవకాశం**
**వచ్చే నెల ll నుంచి జూన్ 9 వరకు**
**క్షేత్రస్థాయిలో ఇళ్ల సమాచార సేకరణ**

రాజాపేట ఏప్రిల్ 19 ప్రభాతవార్త

రాజపేట మండల తహసీల్దార్ వల్లపు ప్రదీప్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నిబంధనల ప్రకారం జనగణనకు మండల యంత్రాంగం సిద్ధమవుతోంది. ముందుగా ఇళ్ల లెక్కింపు, ఆ తర్వాత జనాభాను లెక్కించనున్నారు. ఈనెల 26 నుంచి ప్రజలకు స్వీయ గణన నమోదుకు అవకాశం ఇచ్చారు. మే 11 నుంచి జూన్ 3వ తేదీ వరకు క్షేత్రస్థాయి గృహాల సమాచారాన్ని సేకరించ సున్నారు. 2027 ఫిబ్రవరి 10వ తేదీ నుంచి జనగ ణన చేపట్టనున్నారు. ఇందుకోసం సిబ్బందికి ఇప్ప టికే పలు దఫాలుగా శిక్షణ ఇవ్వగా.. ఎన్యుమరేటర్లకు, సూపర్వైజర్లకు ఆరు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. ప్రతి 600 నుంచి 800 మంది జనాభాకు ఒక ఎన్యుమరేటర్ ప్రతి ఆరు గురు ఎన్యుమరేటర్లను ఒక సూపర్వైజర్ పర్యవేక్షి స్తారు. మండలంలో మొత్తం 78 మంది సూపర్వైజర్లు శిక్షణ పొందుతుండగా 79 భాగాలుగా తాసిల్దార్ వల్లపు ప్రదీప్ విభజించారు. మే 11నుంచి జూన్ 9వ తేదీ వరకు ఎన్యు మరేటర్లు సర్వే చేయనున్నారు. తొలిదశలో క్షేత్ర స్థాయి గృహాల సమాచారాన్ని సేకరిస్తారు. 23 గ్రామ పంచాయతీల లో ఇళ్ల జాబితాలను రూపొందిస్తారు. ఆయా ఇళ్లలోని కుటుంబాల జీవన స్థితిగతు లను గుర్తిస్తారు. ఆయా గ్రామాలు, మున్సిపాలిటీల్లో ఎన్ని గృహాలు ఉన్నాయో గుర్తించి, ప్రాంతాలవారీగా మ్యాప్లను రూపొం దిస్తారు. 2027 ఫిబ్రవరిలో నిర్వహించనున్న జనగ ణన సర్వేలో కుటుంబంలోని ఇతర సభ్యుల వివరాలను సేకరిస్తారు. తొలి దశ సర్వేలో నివాస గృహం స్థితి, వాహనాలు, ఆహారపు అలవాట్ల తోపాటు 38 రకాల ప్రశ్నలు ఉంటాయి. పూర్తిగా డిజిటల్ పద్ధతిలోనే ఈ సర్వే కొనసాగుతుంది. జిల్లాస్థాయి 10 మంది అధికారులు ఇళ్ల జాబితా, ఆ కుటుంబాల జీవనస్థితిగతుల నమోదును పరిశీలిస్తారు. జనాభా గణన ప్రధాన అధికారిగా కలెక్టర్ వ్యవహరించనున్నారు. ఆయనకు సహాయ ముఖ్య జిల్లా జనగణన అధికారిగా అదనపు కలెక్టర్ ఉంటారు. 26 నుంచి మే 5 వరకు స్వీయగణన: జనగణనలో తాజాగా స్వీయ గణన నమోదు ప్రక్రియ తీసుకువచ్చారు. ఈనెల 26 నుంచి మే 5వ తేదీ వరకు ఈ కార్యక్రమం ఉంటుంది. ప్రజలు తమ కుటుంబ వివరాలు, నివాసం వంటి పలు అంశాలు ప్రభుత్వం ఇచ్చిన ఆన్లైన్ పోర్టల్ ఎస్. ఈ .సెన్సస్ . గోవ్ .ఇన్ లో స్వయంగా నమోదు చేయాలి. ఎన్యుమ రేటర్ ఇంటికి వచ్చి అధికారిక వెబ్సైట్ లో వివ రాలను నమోదు చేసి సబ్మిట్ చేస్తారు. ఇందుకోసం ప్రతి ఇంటికి ఒక ప్రత్యేక ఐడీ ఇస్తారు. ఫీల్డ్ ఎన్యుమ రేటర్ ఈ డేటా ఐడీని ధ్రువీకరిస్తారు. జనగణనకు సంబంధించి మొదటి దశ శిక్షణ తరగతులు శనివారం నుంచి ప్రారంభం కాగా , క్షేత్రస్థాయిలో ఈ ప్రక్రియను పక డ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తహసిల్దార్ వల్లపు ప్రదీప్ తెలిపారు. జనగణన విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఈనెల 18, 20, 21 తేదీల్లో మొత్తం మూడు రోజుల పాటు ప్రత్యేక



శిక్షణ ఇస్తున్నట్లు, రెండవ బ్యాచ్ కు మరో మూడు రోజులు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు తమకు కేటాయించిన కేంద్రాలకు నిర్ణీత సమయానికి హాజరుకావాలని సూచించారు. జనగణనలో సాంకేతికత వినియోగం పెరిగిన నేపథ్యంలో, మొబైల్ యాప్ల నిర్వహణ, డాటా ఎంట్రీ, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లపై సిబ్బందికి నిపుణులతో అవగాహన కల్పించను న్నట్లు పేర్కొన్నారు. జనగణన సమయంలో పాటించాల్సిన విధివిధానాలు, బాధ్యతలపై ప్రతి ఒక్కరూ స్పష్టత కలిగి ఉండాలని పేర్కొ న్నారు. జనగణన దేశ భవిష్యత్ ప్రణాళికలకు కీలకమైనదని, ఇందులో ఎలాంటి తప్పులకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా వివ రాలు నమోదు చేయాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహించొద్దని తెలిపారు. శిక్షణ కార్యక్రమాలు విజయవంతమయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచే యాలని తహసిల్దార్ వల్లపు ప్రదీప్ కోరారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలి

ఆలేరు, ఏప్రిల్ 19 (ప్రభాతవార్త):

ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని ఏబీవీపీ ఆంధ్రప్రదేశ్-ఛత్తీస్‌గఢ్ పూర్వ రాష్ట్ర సంఘటన కార్యదర్శి నారిశెట్టి ఆదిశేషు సూచించారు. ఆదివారం ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని కమలమ్మ జనార్ధన్ గార్డెన్‌లో ఏబీవీపీ ఆలేరు పూర్వ కార్యకర్తల ఆధ్వర్యంలో, ఆలేరు మున్సిపాలిటీ ఐదో వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన పాశికంటి సంపత్‌కు ఆత్మీయ అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన వక్తగా పాల్గొన్న నారిశెట్టి ఆదిశేషు మాట్లాడుతూ, పాశికంటి సంపత్ విద్యార్థి దశలోనే ఏబీవీపీ ద్వారా విద్యార్థుల సమస్యల సాధనకై పోరాటాలు చేసి పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు. ఏబీవీపీ అంటే




కట్టుబాటు, క్రమశిక్షణ, సేవాభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. సంపత్ ఆ విలువలను ఆచరణలో పెట్టి ప్రజా క్షేత్రంలో విజయాన్ని సాధించారని తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆర్‌ఎస్‌ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా సహ సంఘచాలక్ బండిరాజుల శంకర్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు కనబరిచిన సంపత్ ప్రజా ప్రతినిధిగా గెలవడం అభినందనీయమని అన్నారు. ప్రజలతో సన్నిహితంగా ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాశికంటి సంపత్‌ను పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ బాగ్ కన్వీనర్ మైదం భాస్కర్, కన్వీనర్ పేరపు ఆనంద్, కోకన్వీనర్ కట్కమోజి దీపక్, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బల్ల హరీష్, పూర్వ కార్యకర్తలు పులిపల మహేష్, తోట మల్లయ్య, పసుపునూరి వీరేశం, కంతుల శంకర్, గంగరాజు నవీన్, మొరిగాడి వైకుంఠం, ఆలేటి శ్రీకాంత్, సురేష్, ఉల్లోజు బట్టు క్రాంతి, అరవింద్, జూల శ్రీధర్, పత్తి సతీష్, పగడాల శీను, పడగంటి చంద్రశేఖర్, జూకంటి సంపత్, జూకంటి కృష్ణ, వినయ్, కవతారపు సాయి, కొమ్ము శ్రావణ్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు తల్లాడలో జిల్లా రైతు సంఘం మహాసభలు

**రైతులెదుర్కొంటున్న సమస్యలపై ప్రధాన చర్చ**
**మొక్కజొన్నరైతులు కొనుగోలు కేంద్రాలు**
**లేకపోవడంపై ప్రధాన ఎజెండా**
**కౌలు రైతులకు కోసం ప్రత్యేక చట్టం**
**చేయాలని కార్యాచరణ**

తల్లాడ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

జిల్లాలో మొక్కజొన్న రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని, ధరణి పోర్టల్ వచ్చాక కూడా రైతులకు పాస్‌బుక్ మంజూరు కావడం లేదని, ఖమ్మం జిల్లా ప్రజలు ఎన్నో ఏళ్ళ నుండి ఎదురుచూస్తున్న సీతారామ ప్రాజెక్టుకు ప్రభుత్వం బడ్జెట్‌లో పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేయకపోవడం సోమవారం తల్లాడలో జిల్లా రైతు సంఘం మహాసభలు ప్రధాన ఎజెండాగా చర్చ జరగనుంది. కు జిల్లా వ్యాప్తంగా 200 మంది ప్రతినిధులు హాజరవుతారని ఈ సమావే శంలో విద్యుత్ సంస్థల్లో మార్కెట్ ముసాయిదా బిల్లును వ్యతిరేకిస్తూ రైతన్నలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యపై చర్చ జరగనుంది. అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే సీతారామ ప్రాజెక్ట నిర్మాణం పూర్తి చేయాలంటే ప్రభుత్వం రూ. 9 వేల కోట్ల రూపాయలు కేటాయింపు చేయాల్సి ఉందని గుర్తు చేస్తూ లిఫ్ట్ ఇరిగేషన్‌ల స్కీమ్‌లు మరమ్మత్తులకు నోచుకోవడం లేదని వాపోయారు. ఈ సందర్భంగా స్థానిక కళ్యాణమండపంలో దివంగత కాసాని ఐలయ్య,



సామినేని రామారావు ప్రాంగణంలో సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆదివారం రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సీనియర్ నాయకులు తాతా భాస్కర్‌రావు, పులి వెంకట నర్సయ్య, గుంటుపల్లి వెంకటయ్య, నల్లమోతు మోహన్‌రావు, షేక్ మస్తాన్, సైదులు, సత్తెనపల్లి నరేష్, ఏర్పాట్లను పర్యవేక్షించి విజయవంతం చేయాలని కోరారు.

## మునుగోడు వార్త

# నేడు శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

మర్రిగూడ, ఏప్రిల్19, ప్రభాతవార్త :

మర్రిగూడ మండల కేంద్రంలో శ్రీ ఆంజనేయస్వామి దేవస్థాన ప్రాంగణంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణం చేపట్టేందుకు ఆలయ కమిటీ, గ్రామ ప్రజల సంకల్పం మేరకు నేడు (సోమవారం) శంకుస్థాపన నిర్వహించబడినని మర్రిగూడ సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్‌గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయ పురోహితుల కోరిక మేరకు రోహిణి నక్షత్ర యుక్త మిధున లగ్న పుష్కరాంశ శుభ ముహూర్తమున శంకుస్థాపన కార్యక్రమం చేయబడునని, మర్రిగూడ గ్రామంలో జరుగుతున్న నూతన రామాలయ నిర్మాణం కోసం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ గ్రామస్తులను కోరారు.

# లెంకలపల్లిలో చలివేంద్రం ఏర్పాటు



మర్రిగూడ, ఏప్రిల్19, ప్రభాతవార్త :

మండలంలోని లెంకలపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ అయితేగోని పద్మా వెంకటయ్యగౌడ్ తెలిపారు. ప్రజలకు, ప్రయాణికులకు చల్లని త్రాగునీరు అందించడమే ధ్యేయమని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేతరి శంకర్, వార్డు సభ్యులు గుండెపూరి శ్రీను, దామెర మేఘన మల్లేశా, ఝాన్సీ రాణి, నరసింహ, కల్పన అంజయ్య మాజీ ఉపసర్పంచ్ బుర్కల్ లక్ష్మయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు





యాదగిరిగుట్ట ఏప్రిల్ 19 ప్రభాతవార్త

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో ఆదివారం వద్దిరాజు రవిచంద్ర ఎంపీ రాజ్యసభ, తీన్మార్ మల్లన్న( నవీన్ కుమార్ )ఎమ్మెల్సీ, వి హనుమంతరావు మాజీ ఎంపీ, నాయుడు సత్యనారాయణ చైర్మన్ తెలంగాణ హ్యాండీక్రాఫ్ట లు స్వామి అమ్మవాలను దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన ప్రముఖులకు ఆలయ అర్చకులు పూలమాలతో స్వాగతం పలికారు అనంతరం గర్భాలయంలో స్వామి అమ్మ వార్ల కు ప్రముఖులు ప్రత్యేక పూజలను గావించారు అనంతరం స్వామి అమ్మవార్లకు విశేష కళ్యాణోత్సవంలో మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వేద పండితులు ఆలయానికి వచ్చిన ప్రముఖులకు ఘనంగా వేదమంత్రాలతో ఆశీర్వచనం చేశారు ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో భవాని శంకర్ డిఇఓ నవీన్ కుమార్ ప్రధాన అర్చకులు కాండూర్ వెంకటాచార్యులు శ్రీధర్ ఆచార్యులు సురేంద్ర చార్యులు మాధవాచార్యులు ఆలయ అర్చకులు సురేందర్రెడ్డి సీతారామచార్యులు చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి కోసం ప్రభుత్వం కృషి

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్, ప్రభాత వార్త .ఏప్రిల్ 19,** ఆలయాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ మండలం నెల్లిబండ గ్రామంలోని శ్రీ లింగమంతుల స్వామి దేవస్థానం వద్ద రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ జాతర విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు సీసీ రహదారిని నిర్మించినట్లు తెలిపారు. త్వరలోనే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు గుట్టపైకి వెళ్లే రహదారి నిర్మాణం, గుట్ట చుట్టూ ఫెన్సింగ్ పనులు కూడా చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్ పర్సన్ రజిత శ్రీనివాస్ గౌడ్ .కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏసు పాదం. పన్నాల రాఘవరెడ్డి. లింగాల వెంకన్న .గాజుల సుకన్య శ్రీనివాస్ .పోతుల రవీందర్. నెల్లిబండ సర్పంచ్ ఆడెపు రాఘవులు.



దేవాలయ చైర్మన్ యాదగిరి రెడ్డి. ధర్మకర్తలు ఆడెపు సతీష్. గుడికుంట్ల శివశంకర్. బుడిగే శైలజ. మాజీ ఎంపీటీసీ యానాల శేఖర్ రెడ్డి. ఎక్స్ ఉపసర్పంచ్ లక్ష్మణ్. ముసుగు పుల్లయ్య. సంజీవరెడ్డి. సుదర్శన్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి .యానాల వెంకటరెడ్డి .కక్కిరేణి సైదులు. ఓరుగంటి విష్ణు. .బుడిగ జానయ్య .ఆడపు సైదులు. తదితరులు పాల్గొన్నారు




# నేటి తరానికి స్ఫూర్తి

## డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి

చిట్యాల, ఏప్రిల్ 19, ప్రభాతవార్త



స్వయంకృషి, పట్టుదలతో కష్టాలను అధిగమించి ఐఏఎస్ హోదా సాధించిన ప్రముఖ సాహితీవేత్త, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డికి చిట్యాలలో ఆదివారం ప్రమోద సాహితీ సమితి, నరసింహారెడ్డి మిత్ర బృందం ఆధ్వర్యంలో ఘన పౌర సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ సాహితి సంస్థ జిల్లా అధ్యక్షులు కుక్కుడాల గోవర్ధన్ అధ్యక్షత వహించగా విశ్రాంత న్యాయమూర్తి కుకుడాల లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కుకుడాల లక్ష్మణ్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగిన ఏనుగు నరసింహారెడ్డి నేటి యువతకు ఆదర్శమని కొనియాడారు. తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు నాలేశ్వరం శంకరం మాట్లాడుతూ నరసింహారెడ్డి ఒక ఉత్తమ అధికారి మాత్రమే కాకుండా కవిగా కూడా సఫలీకృతుడయ్యాడని అన్నారు. రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ మిత్రబృందం నిర్వహించిన ఈ పౌర సన్మానం తర్వాత తరాలకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. డా. ఏనుగు నరసింహారెడ్డి తన ప్రసంగంలో మాట్లాడుతూ ఏ రంగంలో అభిరుచి ఉందో ఆ రంగంలో కృషి చేస్తే తప్పకుండా ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని తెలిపారు. తెలుగు భాషపై మక్కువతోనే చదువుకుని ఈ స్థాయికి చేరుకున్నానని, తనను తీర్చిదిద్దిన చిట్యాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్, వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మీ సైదులు, ప్రమోద సాహితీ ప్రధాన కార్యదర్శి తాడూరి చంద్రం, సృజన సాహితీ అధ్యక్షుడు పెరుమాళ్ళ ఆనంద్, ఏభూషి నరసింహ, డా. సాగర్ల సత్తయ్య, సిలివేరు నరసింహ, పాటి మాధవరెడ్డి, ఏనుగు నరసింహారెడ్డి మిత్రబృందం శివకోటి యాదగిరి, నాంపల్లి శ్యాంప్రసాద్, శీల సత్యనారాయణ, చెరుపల్లి రఘునాథం, ఇమ్మడి శ్రీనివాస్, ఏనుగు నరసింహ రెడ్డి, పోకల స్వామి, సిలివేరు కృష్ణ, పి సుదర్శన్ రెడ్డి, రావుల నర్సిరెడ్డి, ఎండి గాలిబ్, బహుదూర్ సింగ్, శివకోటి రమేష్, వేలుపల్లి వెంకటేశ్వర్లు, బొబ్బల శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చౌగోని బుచ్చమ్మ మృతదేహానికి దైద రవీందర్ నివాళి

నకిరేకల్, ప్రభాత వార్త. ఏప్రిల్ 19,



నకిరేకల్ మండలంలోని పాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చౌగోని సైదులు గౌడ్ సతీమణి చౌగోని బుచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం విషయం తెలుసుకున్న టీపీసీసీ ప్రధానకార్యదర్శి దైద రవీందర్ పార్టీ నాయకులతో కలిసి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సైదుల్ గౌడ్ తో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చింత పున్నం, మాజీ ఎంపీటీసీ మాచర్ల స్వామి, యూత్ కాంగ్రెస్ నాయకుడు మాచర్ల శేఖర్, చౌగోని అంజయ్య, బొల్లం పురుషోత్తం, చౌగోని సైదులు, నాగరాజు, ఎల్లస్వామి తదితరులు ఉన్నారు.

# పేదల పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధి

## చెర్వుగట్టు గ్రామంలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

నార్కట్ పల్లి ప్రభాతవార్త , ఏప్రిల్ 19



ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పెన్నిధి అని చెరువుగట్టు గ్రామ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య అన్నారు. ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందిన గౌరిదేవి శంకరయ్య, రాగిపాణి శంకరాచారి మరియు గుమ్మళ్ళ బాయి గ్రామానికి చెందిన బొబ్బిలి ఉమలకు ముఖ్యమంత్రి సహాయ నిధి సహాయం మంజూరైంది. స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో బాధితులు సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వం స్పందించి చెక్కులను మంజూరు చేసింది. ఆదివారం చెర్వుగట్టు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఆయన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా గౌరిదేవి శంకరయ్యకు రూ.46,000, రాగిపాణి శంకరాచారికి రూ.33,500, బొబ్బిలి ఉమకు రూ.27,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు వారాల రమేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రేగట్టే నవీన్ రెడ్డి, మాజీ వార్డ్ సభ్యుడు కూకుట్ల చంద్రయ్య, వార్డ్ సభ్యులు రేగట్టే లక్ష్మిమ్మ, నర్సిరెడ్డి, కూకుట్ల శ్రీకాంత్, వంటేపాక శిరీష శివ, యువజన నాయకులు శంకర్, సాయి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నార్కట్‌పల్లిలో మహిళా రిజర్వేషన్‌పై ధర్నా

## , బి ఎల్ ఓ బీజేపీ మండల కార్యశాల

**నార్కట్పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 19** మహిళలకు 33 రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నార్కట్పల్లి మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో నల్లగొండ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. నార్కెట్పల్లి మండల పార్టీ అధ్యక్షుడు మేడపైన శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి నకిరేకల్ అసెంబ్లీ ఇన్చార్జి నగరగంటి మొగులయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంగా ఓటు వేయడాన్ని వారు తీవ్రంగా విమర్శించారు. మహిళలకు 33 రిజర్వేషన్ అమలు చేయాలనే సంకల్పంతో బీజేపీ ప్రభుత్వం ముందుకు సాగుతుండగా, కాంగ్రెస్ పార్టీ దీనికి వ్యతిరేకంగా వ్యవహరించడం మహిళలను అగౌరవపరిచే చర్యగా పేర్కొన్నారు. మహిళలను చట్టసభల్లోకి తీసుకురావడంపై కాంగ్రెస్ పార్టీకి ఆసక్తి లేదని విమర్శించారు. ఇలాంటి చర్యలను మహిళా సమాజం ఖండించాలని పిలుపునిచ్చారు. అనంతరం బూత్ లెవెల్ ఏజెంట్ల బీజేపీ మండల కార్యశాల నిర్వహించారు. వచ్చే వారం 25వ తేదీన కట్టంగూరు మండలంలో జరగనున్న బి ఎల్ ఏ టు నకిరేకల్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొరివి శంకర్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు నడింపల్లి శ్రవణ్ కుమార్, సీనియర్ నాయకులు పాల్వాయి భాస్కర్ రావు, వార్డు సభ్యుడు వడ్డేగోని రామలింగం, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జ్ కొప్పు శ్రీకాంత్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు యాట చంద్రశేఖర్, నాయకులు పాలకూరి రమేష్, పానుగుల్ల శివ, చెరుకుపల్లి ప్రశాంత్, సంతోష్, ఇట్టబోయిన నాగేష్, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రైతాంగానికి సాగునీరు అందించేందుకు పనులు వేగవంతం చేయాలి

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్, ప్రభాతవార్త .ఏప్రిల్ 19,** రైతాంగానికి సాగునీరు సకాలంలో అందించేందుకు సాగునీటి ప్రాజెక్టులు, లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గ పరిధిలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు, అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, అలాగే పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వల పురోగతిపై సమగ్రంగా వివరాలు తెలుసుకున్నారు. పనులు నిర్ణీత కాలంలో పూర్తి చేసి రైతులకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఇతర ఇరిగేషన్ పనులను కూడా వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని తెలిపా. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ రజిత శ్రీనివాస్ గౌడ్ .కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి .లింగాల వెంకన్న. ఇరిగేషన్ శాఖ అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ జ్యోతులు పూలే అంబేద్కర్

### ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి అబ్బాస్

**నల్గొండ టౌన్ ఏప్రిల్ 19, ప్రభాత వార్త:** భారతదేశంలో దశాబ్దాలుగా నాటుకొని పోయిన అస్పృశ్యత, అంటరానితనం, సామాజిక దోపిడీ వంటి అసమానతలపై అక్షర యుద్ధం చేసిన జ్ఞాన జ్యోతులు మహాత్మ జ్యోతిరావు పూలే, బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం డి అబ్బాస్ కొనియాడారు. భారత సామాజిక విప్లవకారులు మహాత్మ జ్యోతిరావు పూలే, భారత రాజ్యాంగ పిత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్ లో నిర్వహించిన పూలే అంబేద్కర్ జన జాతర సభకు కొండేటి శ్రీను అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పూలే, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన వక్తగా విచ్చేసిన ఎండి అబ్బాస్ మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్. అంబేద్కర్ భారతీయ సమాజంలో సామాజిక న్యాయం, సమానత్వం స్థాపనకు శాస్త్రీయ దృక్పథంతో నిరంతరం పోరాడిన మహనీయులు అన్నారు. పూలే విద్యను సామాజిక విముక్తి సాధనంగా భావించి అణగారిన వర్గాల సాధికారతకు పునాది వేయగా, అంబేద్కర్ రాజ్యాంగ రూపకర్తగా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృ త్వంలను సంస్థాగతంగా స్థాపించా రన్నారు. ఈ ఇద్దరి ఆలోచనల్లో మానవతావాద సమానత్వం కులవివక్షకు వ్యతిరేక సిద్ధాంతం కీలక స్థానాన్ని పొందాయన్నారు. పూలే సామాజిక సంస్కరణలను ప్రజల్లో చైతన్యంతో ముందుకు తీసుకెళ్లగా, అంబేద్కర్ చట్టబద్ధ మార్గాల ద్వారా హక్కులను స్థిం పరిచారన్నారు. వారి పోరాటం కేవలం ఒక వర్గానికే పరిమితం కాకుండా సమగ్ర మానవ సమాజ నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకొని కొనసాగించారన్నారు. తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు





అంబటి నాగయ్య మాట్లాడుతూ.. అవమానాలకు గురవుతున్న అణగారిన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడానికి అక్షరాలను ఆయుధంగా ఎంచుకున్న పూలే, అంబేద్కర్ చేసిన పోరాటం భారతదేశ చరిత్రలో చిరస్మరణీయమన్నారు. రాజ్యాంగ పరంగా ప్రతి పౌరుడికి హామీ ఇచ్చిన మోలిక హక్కులు అంబేద్కర్ దృష్టిలో సామాజిక విప్లవానికి బలమైన పునాది అయ్యాయని అన్నారు. ముఖ్యంగా సమానత్వ హక్కు, వివక్షత నిషేధం హక్కు, ఉద్యోగాలలో సమాన అవకాశాలు, అణచివేతకు వ్యతిరేకంగా రక్షణలు వంటి అంశాలు సామాజిక న్యాయం సాధనలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆన్నారు. ఆర్థిక, సామాజిక సమానత్వం సాధించడమే అంబేద్కర్ ఆశయమన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలోకి తీసుకురావడం ద్వారా మాత్రమే సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించ గలమని, ప్రతి ఒక్కరు రాజ్యాంగ విలువలను కాపాడే బాధ్యతతో పనిచేయాలని వారన్నారు. ప్రముఖ న్యాయవాది దర్శనం నరసింహ మాట్లా డుతూ.. మహాత్మ జ్యోతిరావు పూలే మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రతిపాదించిన మానవ గౌరవ సమానత్వ దృక్పథం భారతీయ సమాజానికి శాశ్వత మార్గదర్శకంగా నిలిచా యన్నారు. ప్రతి మనిషి పుట్టుకతోనే సమాన హక్కులు, గౌరవం కలిగి ఉండాలని వారు స్పష్టం చేస్తూ, కులం ఆధారంగా ఏర్పడిన అస మానతలను నిర్మూలించడం సమాజ అభివృద్ధికి అత్యవసరమని పేర్కొన్నారు. వర్ణ, కుల ఆధిపత్యాన్ని నిరాకరిస్తూ, మానవ విలువల ఆధారంగా సమాజ నిర్మాణం జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రేమీడాల పరుశరాములు, అంబేద్కర్ వాది గురుకుల ప్రిన్సిపల్ గాదే లింగస్వామి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి నేలపట్ల సత్య నారాయణ, బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొలగాని పర్వతాలు, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఎడ్ల సైదులు, ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు మల్లెపాక వెంకన్న, జిల్లా అధ్యక్షులు మామిడి సైదులు, ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు మానుపాటి బిక్షమయ్య, ప్రముఖ అడ్వకేట్ రజియోద్దీన్, టిఆర్ఎస్ నగర అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, అడ్వకేట్ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు పందుల సైదులు గౌడ్, దళిత నాయకుడు భాషాపాక హరికృష్ణ, గాయకుడు రిటైర్ ప్రిన్సిపల్ కత్తుల శంకర్, కవి రచయిత బండారు శంకర్, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు దండంపల్లి సత్తయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాంపల్లి చంద్రమోళి, కుమ్మరి శంకర్, గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న, మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు అద్దంకి రవీందర్, లంబాడా హక్కుల పోరాట నాయకుడు నరేష్ నాయక్, యుటిఎఫ్ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కన్వీనర్ నరసింహ తదితరులున్నారు.

---

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

### క్రమం తప్పకుండా యోగా చేస్తే రుగ్మతలు దూరం

### ఆసనాలతో తగ్గుతున్న బీపీ, షుగర్ పెరుగుతున్న నిరోధక శక్తి

### ఆధ్యాత్మిక శ్రేయస్సును మెరుగు పరుస్తున్న యోగ సాధన

### యోగ గురువు నాగేశ్వరరావు

**నల్గొండ టౌన్ ఏప్రిల్ 19, ప్రభాత వార్త:** మానవాళి జీవనశైలిలో ఒత్తిడి, ఆందోళన, శారీరక రుగ్మతలు సాధారణమైపోయాయి. ఈ నేపథ్యంలో శరీరం మనస్సును ఏకీకృతం చేస్తూ సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించే అద్భుత మైన మార్గం యోగా అని యోగా అనేది కేవలం శారీరక వ్యాయా మం మాత్రమే కాదు, ఇది ఒక జీవన విధానం, ఇది శారీరక, మానసిక ఆధ్యాత్మిక శ్రేయస్సును మెరుగు పరుస్తుందని యోగ గురువులు పేర్కొంటు న్నారు. యోగ శరీరంలోని అన్ని భాగాల పనితీరును మెరుగుపరుస్తుందని వెన్నుముక బలానికి ఊపిరితిత్తుల సామర్థ్యానికి మంచిదని మనస్సును నిశ్చలం చేయడానికి ఏకాగ్రత పెంచడానికి తోడ్పడతాయని చెబుతున్నారు. రోజుకు కనీసం 3045 నిమిషాల పాటు యోగా సాధన చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో పాటు, ఒత్తిడి లేని



జీవితాన్ని పొందవచ్చు. యోగాతో పాటు సమతుల్య ఆహారం తీసుకోవడం కూడా అంతే ముఖ్యంమని పేర్కొంటున్నారు. ఏదైనా కొత్త యోగాసనాలను ప్రారంభించే ముందు నిపుణుల సలహా తీసుకోవడం ఉత్తమమని యోగా గురించి మరింత సమాచారం కావాలన్నా మీకు ఏవైనా నిర్దిష్ట ఆరోగ్య సమస్యలు ఉంటే తమను సంప్రదిస్తే దానికి తగిన ఆసనాలు సూచిస్తామని యోగ గురువు తెలిపారు. దానికి తగిన ఆసనాలు సూచిస్తామని యోగ గురువు నల్గొండ పట్టణానికి చెందిన ఊట్కూరి నాగేశ్వరరావు తెలిపారు.

**యోగ సాధునతో థైరాయిడ్ సమస్య తీరింది**

**: దాసోజు సురేఖ**

ప్రతిరోజూ యోగా సాధన చేయడంతో నాకు థైరాయిడ్ సమస్య తీరుతందని, అధిక బరువు తగ్గిందని నల్లగొండ పట్టణానికి చెందిన దాసోజు సురేఖ తెలిపారు. సూర్య నమస్కారాలు చేయడం ద్వారా బీపీ, షుగర్ నార్మల్ గా ఉం మటోందని అదేవిధంగా ధ్యానం చేస్తుండడంతో ఒత్తిడి తగ్గి ప్రశాంతమైన నిద్ర వస్తోందన్నా రు. మనకు ఎంత పని ఉన్నా ప్రతిరోజు యోగాసనాలు తప్పకుండా చేయాలని దీంతో రుగ్మతలు వచ్చినా తట్టుకుని నిలబడే శక్తి వస్తుందన్నా రు శారీరక శ్రమ లేని వారికి యోగ సాధన ఎంతో ఉపయోగకరమని అన్నారు.

**యోగ గురూజీ ఊట్కూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ..**

క్రమం తప్పకుండా ప్రతిరోజూ అరగంట నుంచి గంటసేపు యోగాసనాలు వేయడం ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని, అదేవిధంగా శారీరక శ్రమ లేని వారికి ఈ యోగాసనాలు చాలా ఉపయోగకరంగా ఉంటాయని నల్లగొండ పట్టణానికి చెందిన యోగ గురూజీ ఊట్కూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. యోగా చేయడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరిగి అనారోగ్య సమస్యలను అధిగమించడానికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు. ప్రజలకు 15 సంవత్సరాలుగా ఉచితంగా యోగాసనాలు నేర్పిస్తున్నానని యోగా చేయడం ద్వారా శారీరకంగా,



ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండవచ్చుని నిగ్రహంగా, ఓపికగా ఉండి బరువు తగ్గవచ్చుని ఆన్లైన్ ద్వారా కూడా రష్యా, ఇండోనేషియాలో ఉంటున్న తెలుగు వాళ్లు యోగా నేర్చుకుంటున్నారని తెలిపారు.

---

## నల్లగొండ వార్త

# మహిళల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ

### : నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్నా కైలాష్ నేత



**నల్లగొండ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** మహిళా సాధికారత ఆర్థిక రాజకీయ సమానత్వానికి పాటుపడిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్నా కైలాష్ నేత అన్నారు. ఆదివారం నాడు యాదవ సంఘం భవన్లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ దేశ తొలి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ అని ఆమె నాయకత్వంలో భారతదేశం ప్రగతి పథంలో వచ్చిందన్నారు. శ్రీమతి సోనియా గాంధీ యూపీఏ చైర్ పర్సన్ గా దేశంలో ఉండబడే బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల అభివృద్ధికై అనేక సంస్కరణలు చేపట్టిన ధీశాలి అని కొనియాడారు. 40 సంవత్సరాల నుంచి ఉన్న బిజెపిలో ఒక్కరైనా అధ్యక్షులు మహిళలను చేశారా జాతీయ పార్లమెంటు కమిటీలో మహిళలు ఉన్నారా నేడు 21 రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బిజెపిలో ఎంతమంది మహిళలు ఉన్నారని ప్రశ్నించారు .దేశ రాష్ట్రపతిగా ప్రతిభా పాటేల్ ను రాష్ట్రపతి చేసిన ఘనత కాంగ్రెస్కు దక్కుతుందన్నారు నేడు పార్లమెంటులో కుట్రపూరితంగా మోడీ ప్రవేశపెట్టిన బిల్లు విగిపోవడానికి బిజెపి ఫాసిస్టు విధానాలు కారణమన్నారు! డీలిమిటేషన్ లో మహిళల బిల్లులను తీసుకురావడం పెద్ద కుట్రగా అభివర్ణించారు. 2023లో ఆమోదించిన మహిళా బిల్లును ఇప్పుడు ఉన్న పార్లమెంటు శాసనసభ సభ్యుల ఆధారంగా యధాతథంగా ఆమోదించాలని డిమాండ్ చేశారు. బిజెపి తన సామ్రాజ్యవాద కాంక్షతో చీకటి ఎజెండాను అమలు పరచడం ద్వారా దక్షిణా భారతదేశ మరియు చిన్న రాష్ట్రాలను దెబ్బతీయడానికి ఎన్నుకున్న రాజకీయ ఎత్తుగడ అని అలాంటి బిల్లును కాంగ్రెస్ అడ్డుకుందని 2023లో ఆమోదించిన బిల్లును యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మనువాదం ఆధారంగా ఏర్పడ్డ బిజెపి ఏనాటికి మహిళలను గౌరవించదని నేడు మహిళా బిల్లును కాంగ్రెస్ అడ్డుకుందని మొసలి కన్నీరు కారుస్తున్న మోడీని దేశ మహిళలు నమ్మరని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ చైర్మన్ జిల్లపల్లి పరమేష్ ,రవీందర్ రెడ్డి, తోటకూరి పరుశురాములు, ముంతాజ్ అలీ ,చర్లపల్లి గౌతం పగిళ్ల రాజు ,రవితేజ, సాగర్ రెడ్డి, వేముల గోపీనాథ్ , అశోక్, ఇంధనూరి శీను, పరశురాం, చకిలం ఫణి కుమార్ ,శ్రీను నాగార్జున గౌడ్, శరత్, పరశురాం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### 36 ఏళ్ల తర్వాత ఒక చోట కలిసిన మిత్రులు

**తిప్పర్తి ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** పదవ తరగతి కలిసి చదువుకున్న విద్యార్థులు 36 సంవత్సరాల తర్వాత ఒకే చోట చేరి సందడి చేశారు. ఆదివారం తిప్పర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 198990 లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. నాటి రోజులు గుర్తు చేసుకున్నారు. ఆ రోజుల్లో తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను పిలిచి ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులు నాటి రోజులని పూర్తిచేసుకుని ఓల్డ్ ఇస్ గోల్డ్ అనే మాట మరోసారి నిరూపితమైందని కొనియాడారు. ఉదయం పూట ఆధ్యాపకుల ప్రసంగాలతో భావోద్వేగంగా సాగిన ఈ కార్యక్రమం సాయంత్రం వరకు విద్యార్థులు సందడి డ్యాన్సులతో సరదాగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ గోలి వెంకటేశ్వర్లు, మల్లేష్, ఆదిమూలం సూర్యం, రవికుమార్, పుల్లారెడ్డి, నిషి నిరీక్షణ, పాల్వాయి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంద్రపాలనగరంను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

రామన్నపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

చారిత్రాత్మక గ్రామమైన ఇంద్రపాలనగరంను పర్యాటక కేంద్రంగా మార్చి శిథిలావస్థకు చేరిన చెరువు తూములను మరమ్మత్తు చేయాలని సి.పి.ఎం జిల్లా కార్యదర్శి ఎం.డి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పోరుయాత్రలో భాగంగా ఆదివారం ఇంద్రపాలనగరంలో గ్రామ శాఖ నాయకత్వంతో కలిసి పలు సమస్యలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీ.శ ఆరవ శతాబ్దంలో విష్ణుకుండ్యుల రాజధానిగా చేసుకొని పాలించిన చారిత్రాత్మక ప్రదేశం నేడు నిరాధారణకు గురై పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా నెలకొన్నదని అన్నారు. నాలుగు దశబ్దాలుగా గతంలో శాసనసభ్యులుగా ఉన్న ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి హయాం నుండి ఇంద్రపాలనగరంను పర్యాటక కేంద్రంగా మారుస్తామని హామీ ఇస్తూ అమలుకు నోచుకోకుండా పోతుందని, ఇతర ప్రాంతాల నుండి పర్యాటకులు వస్తే కనీసం మంచినీటి సౌకర్యం కూడా లేదని వాపోయారు. నాటి పురాతన ప్రతిమలన్నీ శిథిలమై గుర్తుతెలియని వ్యక్తుల తవ్వకాలతో ధ్వంసమైపోతున్నాయని, పురావస్తు శాఖ చొరవ తీసుకొని వీటిని పరిరక్షి ంచి, పర్యాటకులకు కాటేజీలు ఏర్పాటు చేసి గ్రామానికి రెవిన్యూ పెంచాలని, ప్రభుత్వం వెంటనే పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి సౌకర్యాలు కల్పించాలన్నారు. అదేవిధంగా శిథిలావస్థకు చేరిన చెరువు తూములను వెంటనే మరమ్మత్తు చేయాలని, గత కాలం నుండి ప్రమాదకరంగా ఉండటంతో ఇరువురు వ్యక్తులు మృతి చెందినట్లు తెలిపారు. చెరువుకు ప్రధాన తూము కావడంతో రైతులు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మరమ్మతులు చేసి వెంటనే సమస్య పరిష్కరించాలని అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై అధికారులు ప్రత్యేక చొరవ చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, మండల కమిటీ సభ్యులు మీర్ ఖాజా అలీ, శాఖ కార్యదర్శి గన్నెబోయిన శ్రీనివాస్, కొంగరి నర్సింహా, నాయకులు కొమ్మగోని అశోక్, భువనగిరి అశోక్, నాగు నర్సింహా, రాదారపు మల్లేశం తదితరులు పాల్గొన్నారు






# పేదల భూములు తీసుకోవద్దు

అడ్డగూడూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:



ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అడ్డగూడూరు మండలం డీ.రాపాక గ్రామానికి చెందిన రైతులు, పేదల భూములను స్వాధీనం చేసుకోవద్దని సీపీఎం మండల కార్యదర్శి బుర్ర అనిల్ కుమార్ పేర్కొన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రైతులతో కలిసి ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణంకు ప్రభుత్వం ఎంచుకున్న డీ.రేపాక భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పేద, మధ్యతరగతి ప్రజలను ఆసరాగా తీసుకుని వందల ఎకరాల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడం అన్యాయం అన్నారు. ఈ భూములపైనే ఆధారపడి ఏండ్లుగా ఎన్నో కుటుంబాలు పంటలు పండించుకుని జీవనం సాగిస్తున్నారని, ఆ భూములను లాక్కోవడంపై అధికారులు పునరాలోచించి సాగుభూములను రైతులకే ఇవ్వాలని సీపీఎం తరపున డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పార్టీ తరపున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు కర్నాల యాదగిరి, మర్రేని సోమయ్య, అచ్చయ్య, నర్సింహా, లక్ష్మయ్య, మరిలేని ఆనందం తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి

బీబీనగర్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

మండల పరిధిలోని మగ్దుంపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ పోరుబాట లో భాగంగా మగ్దుంపల్లి నుండి రావి పహాడ్ వరకు గుంతల మయంగా మారిన రోడ్డును సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పరిశీలించి అనంతరం మండల కార్యదర్శి బండారు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ రావి పహాడ్ నుండి మగ్దుంపల్లి వరకు రోజువారీగా రైతులు, కూలీలు, ,ఉద్యోగస్తులు విద్యార్థులు అనేకమంది రోడ్డు గుంతలు గా ఉండటం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గుంతల మయంగా రోడ్డు ఉండడం వలన ఆరోగ్య నిమిత్తం కోసం మాదారం, రావిపాడు, రావిపాడు తండా వాసులు ఎయిమ్స్ కు వెళ్ళవలసి వచ్చినప్పుడు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సికింద్రాబాద్ నుంచి మగ్దుంపల్లి మీదుగా మాదారం వరకు బస్సు వేసినప్పుడు రోడ్డు గుంతల మాయంగా ఉండడం చేత బస్సు రాకపోవడం వలన ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టి మగ్దుంపల్లి మీదుగా మాదారం వరకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బండారు శ్రీరాములు, బండారు భరత్ ,బొడ్డు చంద్రశేఖర్, గోరు కంటి జగపతి, గోరుకంటి శ్రీశైలం ,సిల్వేరు బాలయ్య , బానోతు రాజు తదితరులు పాల్గొన్నారు



# కాముని గూడెం వాగు నుండి అర్ధరాత్రి విచ్చల విడిగా ఇసుక రవాణా నడిపిస్తున్న వారిపై కేసు నమోదు

,ఆత్మకూరు ఎం ఏప్రిల్ 19 ప్రభాత వార్త,



ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో మధిర కాముని గూడెం వాగు నుండి శనివారం అర్ధరాత్రి విచ్చలవిడిగా రెండు ఇసుక ట్రాక్టర్లు ఇసుక ను నింపుకొని తరలిస్తుండగా సమాచార మేరకు ఆ రెండు టార్టర్లను పోలీసులు పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్టు ఎస్సై లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై విలేకరులతో మాట్లాడుతూ డిడి కట్టి, లెటర్ పర్మిషన్ తీసుకొని, ఉదయం 10 గంటల నుండి నాలుగు గంటల వరకు ఇసుకను నడుపుకోవాలని లేనిపోనిసమయం దాటిన వెంటనే ట్రాక్టర్లను సీజ్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు

# చిన్నారుల్లో ఆత్మరక్షణ నైపుణ్యాల పెంపుకు కరాటే దోహదం

బీబీనగర్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

చిన్నారుల్లో ఆత్మరక్షణ నైపుణ్యాల పెంపుకు కరాటే దోహదం చేస్తుందని రాఘవాపురం సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. స్టాండర్డ్ షితో ర్యూ ఇంటర్నేషనల్ కరాటే డో ఇండియా ఆధ్వర్యంలో బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామంలో ఆదివారం కరాటే బెల్ట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు గ్రాండ్ మాస్టర్, చీఫ్ ఎగ్జామినర్ పి. బాలరాజ్, సీనియర్ ఎగ్జామినర్ ఎస్.కే. పర్వేజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ బెల్ట్ పరీక్షలకు ముఖ్య అతిథిగా సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. పరీక్షలు పూర్తైన అనంతరం అర్హత సాధించిన చిన్నారులకు బెల్టులు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని పిల్లలకు సరైన గ్రౌండ్ సౌకర్యం లేకపోవడం గమనించామని, త్వరలోనే గ్రౌండ్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా విద్యార్థులకు టీషర్టులను స్పాన్సర్ చేస్తానని తెలిపారు. గ్రాండ్ మాస్టర్ పి. బాలరాజ్ మాట్లాడుతూ, కరాటే సాధన వల్ల శారీరక దృఢత్వం పెరగడంతో పాటు ఆత్మరక్షణ నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. చిన్నారుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో కరాటే కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామినర్లు ఎల్లల హర్షిత్ యాదవ్, వి. సుమంత్, కె. అభిషేక్ పాల్గొన్నారు



# ఎంజియు ప్రధాన గేటు వద్ద చలివేంద్రం ప్రారంభం

నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 19

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం (ఎంజియు) ప్రధాన గేటు వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ శనివారం ప్రారంభించారు. విశ్వవిద్యాలయం సెక్యూరిటీ విభాగం ఆధ్వర్యంలో వేసవి వేడిని దృష్టిలో ఉంచుకుని ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వేసవిలో విద్యార్థులు, సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కోకుండా ఇలాంటి సౌకర్యాలు కల్పించడం విశ్వవిద్యాలయానికి ప్రాధాన్యమని ఉపకులపతి తెలిపారు. విద్యార్థులు, సిబ్బంది మరియు విశ్వవిద్యాలయానికి వచ్చే సందర్శకులకు చల్లని తాగునీరు అందించడమే దీని ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి, హాస్టల్స్ డైరెక్టర్ డా దోమల రమేష్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ డా బేగ్, మేకల శ్రీహరి తదితర సిబ్బంది పాల్గొన్నారు



# సృష్టికి మూలం ఆది జాంబవంతుడు గుండాలలో భవ్య ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

గుండాల ,ఏప్రిల్ 19 ప్రభాతవార్త

:గుండాల గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యం, కుల ఐక్యతకు ప్రతీకగా నిలిచేలా శ్రీ స్వయంబు ఆది జాంబవ ఆలయ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం నిర్వహించిన సన్నాహక సమావేశం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించింది. కుల పెద్దలు, గ్రామ పెద్దలు ఒకే వేదికపైకి చేరి, జూన్ 07 నుంచి 11 వరకు ఐదు రోజుల పాటు ఆది జాంబవుని విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సన్నాహక సమావేశానికి జాతీయ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బోసుపల్లి ప్రతాప్, ప్రముఖ పరిశోధకులు ప్రొఫెసర్ ఎక్కిరాల వెంకట నరసయ్య, విగ్రహ రూప శిల్పి చింత స్వామి ముఖ్య అతిథులుగా హాజరైనారు .వీరితో పాటు విగ్రహ శిల్పులు వెంకట నరసింహ స్వామి, మాదిగ కుల గురువులు నాదదీపం మహేష్, నాదదీపం మల్లేష్ పాల్గొని ఆది జాంబవంతుని గొప్పతనాన్ని వివరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఎక్కిరాల వెంకట నరసయ్య మాట్లాడుతూ, సృష్టికి మూలపురుషుడిగా ఆది జాంబవంతుడు నిలిచాడని, భూమి ఆవిర్భావానికి ముందే జన్మించిన మహనీయుడి చరిత్రను నేటి తరానికి తెలియజేయడం అత్యంత అవసరమ న్నా రు. ప్రతి గ్రామంలో ఆది జాంబవంతుని విగ్రహాలను ప్రతిష్టించి మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రాబోయే జూన్ నెలలో జరిగే ఈ ఐదు రోజుల మహోత్సవాలకు భారీ స్థాయిలో ఏర్పాట్లు చేయాలని, గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. గుండాల గ్రామానికి చెందిన మాదిగ కుల పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి మద్దతు ప్రకటించారు. ఈ మహోత్సవాలు గుండాల గ్రామాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా నిలబెట్టడమే కాకుండా, కుల ఐక్యతకు కొత్త దిశను చూపనున్నాయని గ్రామ పెద్దలు విశ్వాసం వ్యక్తం చేశారు



# పారదర్శక కొనుగోళ్లు చేపట్టాలి

**మిర్యాలగూడ,ఏప్రిల్ 19. ప్రభాతవార్త:.**

రైతులకు మద్దతు ధర అందించేందుకు ప్రభుత్వం పాక్స్,ఐకెపిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శక కొనుగోళ్లు జరపాలని దామర చర్ల మండల సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్య దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతులే ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తమ ధాన్యాన్ని తరలించి మద్దతు ధ ర పొందాలన్నారు. సన్న రకం ధాన్యానికి వెంటనే బోనస్ చెల్లించాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు అవసరమైన గన్ని బ్యాగులను సరఫరా చేయడంతో పాటు ఎగుమతులు, దిగుమతులు ఎలాంటి



ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సహాయ కార్యదర్శి దా నావత్ శాంత, సీనియర్ నాయకులు ధీరావత్ లింగా నాయక్, జమ్ముల కోటయ్య, శేషయ్య, రాంబాబు, లక్ష్మ య్య, పవన్ కళ్యాణ్, రమేష్ నాయక్, సైదా నాయక్ తదితరులున్నారు.

# ఎండల నుంచి రక్షణ చర్యలు పాటించాలి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**

వేసవి ఎండలు వడగాల్పుల తాకిడి తట్టుకునేలా ప్రజలు రక్షణ చర్యలు పాటించాలని మిర్యాలగూడ ఎంపిడివో శేషగిరి శర్మ సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ కార్యాలయంతో పాటు గ్రామంలోని ప్రముఖ కూడళ్లు బస్టాండ్ దగ్గర చలివేంద్రాలను ఏర్పాటు చేసి తాగునీరు అందుబాటులో ఉండేలా కార్యదర్శులు చర్యలు చేపట్టాలన్నారు. అదేవిదంగా ఉపాధి హామీ కార్మికులు ఉదయం 11 లోపు సాయంత్రం 4 తర్వాత పనులు పూర్తి చేసుకోవాలన్నారు. పని ప్రదేశంలో త్రాగునీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని కోరారు. సోషల్ మీడియా ద్వారా వడదెబ్బ గురించి అవగాహన కల్పించాలని కోరారు.వృద్ధులు, కార్మికులు, గర్భిణీ స్త్రీలు నీడ పట్టున ఉంటు తగినంత నీరు తీసుకోవాలన్నారు.అన్ని పీహెచ్ సీ లు ఉప కేంద్రాలు ఆశా వర్కర్ల దగ్గర ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో కోరారు.



# వివిధ సంస్థలనుండి 30 కుటుంబాలు సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ లో చేరిక.

**తిరుమలగిరి ఏప్రిల్ 19 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండల కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ఈదుల యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు రీ. అనంతరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా తిరుమలగిరి ప్రాంతం ప్రజా ఉద్యమాలకు కేంద్రంగా ఉన్నది. ఈప్రాంతంలో దొరలకు,భూస్వాములకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు జరిగాయని ఆయన అన్నారు. ఎంతో మంది విప్లవ కారులు తిరుమలగిరి ప్రాంతం నుండి ప్రజానాయకులుగా ఉద్యమ ప్రస్థానంలోకి వచ్చి ప్రజల హక్కులకోసం పనిచేసిన చరిత్ర ఉన్నదని అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి నల్లగొండ జిల్లా లో ప్రజలకోసం నిరంతరం ఉద్యమాలు చేస్తుందని,అలాగే ప్రజలపై ప్రభుత్వాలు కొనసాగిస్తున్న నిర్బంధాలు సైతం లెక్క చేయకుండా ప్రజల పక్షాన దృఢంగా నిలబడి పోరాడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బ్రాహ్మణీయ హిందూత్వ భావజాలంతో దేశ ప్రజలను విభజించి పాలిస్తూ ప్రజమధ్య మత చిచ్చులు పెడుతూ ప్రజలను గందరగోళానికి గురిచేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారం లోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అనేక హామీలను ఇచ్చిందని,కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయకుండా మాయ మాటలతో పరిపాలన




చేస్తూ కాలయాపనచేస్తుందని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం నాడు తిరుమలగిరి ప్రాంతం నుండి వివిధ సంస్థలనుండి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ లో చేరారు ఈప్రాంత ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడానికి దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్ టియు రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రాంసింగ్.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కె మదార్.రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.న్యూ డెమోక్రసీ లో చేరిన వారు ఈదుల యాదగిరి. ఎండి జానీ బేగం.చాగంటి నర్స మ్మ.కుంటూరి కుమారి.తోట మంగమ్మ. ఎం. విజయ.దాసరి లక్ష్మీ మ్మ.దొండ విజయ.కాళ్ళ సోమలక్ష్మి మ్మ.తోట పద్మ తదితరులు పాల్గొన్నారు.

# విధులకి హాజరు కాకుండా హాస్పిటల్ కి తాళాలు వేసిన తిరుమలగిరి పీహెచ్ వైద్య సిబ్బంది

**.తిరుమలగిరి ఏప్రిల్ 19 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో విధుల పట్ల నిరక్ష ్యంగా సిబ్బంది ఉన్నారని యువజన కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ అన్నారు.24 గంటలు ప్రజలకి అందుబాటులో ఉండాల్సి న స్టాఫ్ నర్సు లు మరియు సిబ్బంది హాస్పిటల్ కి తాళాలు వేయడం వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నామని వాపోయారు.రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకి అవసరమైన ఆరోగ్యం విషయం లో జాగ్రత్తలు తీసుకుంటున్న ఇలాంటి సిబ్బంది వలన



ప్రభుత్వానికి చెడ్డ పేరు రావడంతో పాటు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పై అధికారులుఇలా విధుల పట్ల నిరక్ష ్యంగా ఉన్న సిబ్బంది పై కఠినమైన చర్యలు తీసుకొని ప్రజల కి న్యాయం చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ యు ఐ సోషల్ మీడియా జిల్లా కోర్డినేటర్ గద్దల అందీప్ తదితరులు పాల్గొన్నారు

# మేడే ఉత్సవాలను గ్రామ గ్రామాన నిర్వహించాలి

**రామన్నపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**

మేడే ఉత్స వాలను గ్రామ గ్రామాన జరపాలని సిఐటియు మండల కన్వీనర్ గొరిగే సోములు పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు మండల కార్యాలయంలో ఆదివారం జరిగిన మండల వర్క్ షాప్ కు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్స వం సందర్భంగా మండల వ్యాప్తంగా అన్ని రంగాల కార్మికులు మేడే ఉత్స వాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. కార్మిక హక్కుల కోసం రక్తం చిందించి ప్రాణాలను అర్పించిన అమరుల త్యాగాల స్పూర్తితో కేంద్ర ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటిత ఉద్యమాలు నిర్మించాలని, అదే స్పూర్తితో ఈ ఉత్స వాల్లో సమస్త కార్మికలోకం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.మే ఒకటవ తేదీన వీధి వీధినా అరుణపతాకాలతో ముస్తాబు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం,అప్పం సురేందర్,గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ బందెల బిక్షం, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వంగాల మారయ్య, ట్రాన్స్ పోర్ట్ యూనియన్ జిల్లా నాయకులు పల్లె సత్యం,మండల నాయకులు పాలెం అంజయ్య,చంద్రయ్య,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు







# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**




పట్టణంలోని బీసీ భవన్ లో ఆదివారం స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ అని బిరుదు పొందిన ఏకైక వ్యక్తి గౌతు లచ్చన్న అన్నారు. వివి గిరి, సుభాష్ చంద్రబోస్, ఆచార్యరంగా తో కలిసి భారత దేశ స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొన్న వ్యక్తి లచ్చన్న అని అన్నారు. ప్రకాశం పంతులు మంత్రివర్గంలో మంత్రిగా పనిచేసిన లచ్చన్న మద్యపాన నిషేధం పై నినందించా రన్నారు. ఇందిరా గాంధీ అత్యవసర పరిస్థితి విధించినప్పుడు స్వేచ్ఛ కోసం పోరాడిన వ్యక్తి లచ్చన్న అని అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని వక్తలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కో కన్వినర్లు దాసరాజు జయరాజు,చేగోండి మురళీ యాదవ్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సీతారాములు గౌడ్, యాదవ సంఘం నాయకులు గంట సైదులు యాదవ్, కిరణ్, యాదయ్య, సుమన్ గౌడ్ పాల్గొన్నారు

# కొనసాగుతున్న పెరుగన్నం పంపిణీ

**మిర్యాలగూడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**



: పాదాచారులు వాహనదారులకు వేసవి ఎండల నుంచి ఉపశమనం కల్పించేందుకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి బీఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెరుగన్నం పంపిణీ ఆదివారం ఆరో రోజు కొనసాగింది. మున్సి పల్ కాంప్లెక్స్ ప్రాంగణంలో ప్రతిరోజు మధ్యాహ్నం 3 వేల మందికి ఉచిత పెరుగన్నం పంపిణీ ని ఆదివారం 35వ వార్డ్ కౌన్సి లర్ దైద సోముసుందర్, 20 వ వార్డ్ కాంగ్రెస్ కౌన్సి లర్ దేశిరెడ్డి శ్రీలేఖ శేఖర్ రెడ్డిలు ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు అవకాశం సద్వినియోగం చేసుకోని ఎండల నుంచి ఉపశమనం పొందాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు ఊర రామకృష్ణ (ఆర్కే), శ్రీనివాస్, కాశన్న తోపాటు కార్యకర్తలు బీఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ సుధా బాలకృష్ణ దంపతులకు ఘన సన్మానం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 19 (ప్రభాత వార్త ):**



మిర్యాలగూడ మున్సి పల్ చైర్మన్ గా ఎన్నికైన చిలుకూరి సుధ, డీసీసీ జిల్లా కార్యదర్శి చిలుకూరు బాలకృష్ణ దంపతులకు ఆదివారం వారి బాల్య మిత్రులు ఆత్మీయ సన్మానం చేసారు. మండలంలోని చింతపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్ సుధ మాట్లాడుతూ తన భర్త స్నేహితుల చేత సత్కరించబడడం సంతోష కర సందర్భం అన్నారు. స్నేహం పవిత్రమైనదని బాల్యస్నేహం కల్మషం లేని అనుబందానికి ఈ సన్మానమే నిదర్శనం అన్నారు. మున్సి పల్ చైర్మన్గా నా బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి, మీ తోడ్పాటు ఆశీస్సు లు అందించాలని చైర్ పర్స న్ సుధా బాలకృష్ణ దంపతులు కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ లారీ యజమానుల సంఘం అధ్యక్షులు చాంద్ పాషా, సీనియర్ జర్నలిస్ట్ ఆజమ్ ఖాన్, షరీప్, బలరాం, !రమేష్, !!ఏజాస్, బక్కమ్యండేలా శ్రీను, పుప్పాల శ్రీను, మహేశ్, మస్తాన్, !!ఇక్బాల్, తస్లీమ్, ఖాసీం, వాసు, గోగినేని వెంకట్, సూర్య నారాయణ, !జానీ పాషా.!కె.ప్రభాకర్, కూనల కృష్ణ, మల్లికార్జున్!!సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక హిందుత్వంతోనే సమాజ పరిరక్షణ

హిందూ ధర్మాన్ని పాటించే ప్రతి ఒక్కరు
పూజారులుగా కొనసాగవచ్చు .....
ధర్మ రక్షణ పీఠం జగిత్యాల
లక్ష్మీనారాయణ స్వామీజీ ......
భారీ మోటార్ సైకిల్ ర్యాలీ ......
కాషాయమయమైన నేరేడుచర్ల







**నేరేడుచర్ల ఏప్రిల్ 19 ప్రభాతవార్త** సామాజిక హిందుత్వం తోనే సమాజా పరిరక్షణ జరుగుతుందని జగిత్యాల ధర్మరక్షణ పీఠం డాక్టర్ లక్ష్మీనారాయణస్వామీజీపేర్కొన్నారు, ఆదివారం నేరేడుచర్ల లోని ఎస్ కె ఎస్ ఫంక్షన్ హాలులో హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పులిజాల వెంకటరమణారావు అధ్యక్షతన నిర్వహించిన హిందూ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు హిందువులలో నాలుగు రకాల హిందువులు ఉంటారని నామమాత్రపు హిందువు, హిందూ వ్యతిరేక హిందువు, ధార్మిక హిందువు, సామాజిక హిందువులు గా ఉంటారని వీరందరూ మన మధ్యలోనే ఉంటారని అన్నారు, వీరిలో సామాజిక హిందువే సమాజానికి ఉపయోగ పడుతూ పరిరక్షిస్తూ ఉంటారని వెల్లడించారు, హిందూ మతం మారిన వారు మారినచోట కుల వివక్షత ఉంటే తిరిగి హిందూ మతంలో చేరాలని పిలుపునిచ్చారు, రాష్ట్రీయ స్వయంసేవక్ లో కులము మతము లేదని మతం మారిన వారు తిరిగి రావాలని కోరారు, ఎమ్మార్పీఎస్ వ్యవ స్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ బ్రాహ్మ ణులే పూజారులుగా కొనసాగాలా, దళితులు పూజారులుగా చేయకూడదా అని ప్రశ్నించారని క్రైస్తవులు కాకుండా హిందూ ధర్మాన్ని పాటించే ప్రతి ఒక్కరూ పూజారులుగా కొనసాగవచ్చని అలాంటి వారిని పంపాలని మందకృష్ణ మాదిగను ఆయన కోరారు, అఖిలభారత ధర్మజాగరణ ప్రముఖు ఆలే శ్యామ్ కుమార్ మాట్లాడుతూ హిందువులు సంఘటి తంగా ఐక్యతగా లేకపోవడం వలన స్వతంత్రత కోల్పోతున్నామని, ఆర్ఎస్ఎస్ హిందువులని జాగృతం చేస్తూ ఐక్యతకు కృషి చేస్తుందన్నారు, ఆర్ఎస్ఎస్ దేశంలో లక్ష గ్రామాలలో, ప్రపంచంలో 50 దేశాలలో కార్యకలాపాలు నిర్వ హిస్తుందని తెలిపారు, హిందువుల ఐక్యమత్యం తోనే దేశం శక్తివంతమవుతుందని తెలిపారు, లవ్ జిహాద్ ను అరికట్టి అమ్మా యిలను కాపాడాలని పిలుపునిచ్చారు, కుటుంబ నియంత్రణ వల్ల హిందువుల సంఖ్య తగ్గుతుందని తెలిపారు, ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు అవుతున్నందున హిందు వుల్లో జాగృతిని చైతన్యాన్ని పెంపొందించడం కోసం హిందూ సమ్మేళనాలు జరుపు కుంటున్నామని తెలిపారు, సంఘటితం ఐక్యత కోల్పోతే స్వతంత్రతను కోల్పోతామని హెచ్చరించారు, అసిస్టెంట్ ప్రొఫెసర్ కళ్లెం స్వప్న మాట్లాడుతూ ప్రపంచం చీకటిలో ఉన్నప్పుడే వేదాలు హిందూ సంప్రదాయం అందించామని, ఐక్యంగా ఉన్నంత కాలం పరా జితులము కామని, హిందువులుగా పుట్టడం అదృష్టమని, కుటుంబ వ్యవస్థ కొనసాగిస్తూస్వదేశీ వస్తువులను ఉపయోగిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు, మొదట స్థానిక పాత నేరేడుచర్ల లోని ఆంజనేయస్వామి దేవాలయం నుండి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ట్రాక్టర్ పై శివుడు, ఆంజనేయ స్వామి విగ్రహాల తో కాషాయ జెండాలు మోటార్ సైకిల్ కట్టుకొని, కాషాయ టవల్స్ ను ధరించి భజన బృందాలచే కోలాటం ప్రదర్శనలచే భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తూ సమావేశ స్థలం ఎస్ కె ఎస్ ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు, హిందూ సమ్మేళనంతో నేరేడుచర్ల పట్టణమంతా కాషాయమైంది ఈ సమ్మేళనానికి వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావు వ్యాఖ్యాతగా వ్యవహరించగా మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి, చల్లా శ్రీలత రెడ్డి,నాగండ్ల శ్రీధర్, దొండపాటి అప్పిరెడ్డి, కొణతం సత్యనారాయణ రెడ్డి, రాచకొండ రామ మోహన్ రావు, ఎంబీఏ కొణతం సీతారామరెడ్డి, రాచకొండ రామ కోటేశ్వర రావు, తాళ్లూరి లక్ష్మీనారాయణ, కొణతం ఆదిరెడ్డి, చలసాని శ్రీనివాసరావు, ఆకారపు వెంకటేశ్వర్లు, కట్ట గణేష్ రెడ్డి, పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి, కొణతం నాగిరెడ్డి, బాలా వెంకటేశ్వర్లు, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్, ఏమి రెడ్డి శంకర్ రెడ్డి, బట్టు మధు, కొణతం లచ్చిరెడ్డి, రాచకొండ శేఖర్, ఊటుకూరి నటరాజ్, కందిబండ శ్రీనివాసరావు, జగని సురేష్, బాలిన సైదులు, ఆర్ఎస్ఎస్ జిల్లా బాధ్యులు మెట్టు వేణుగోపాల్ రెడ్డి, గూడూరు శ్రీనివాస్, సఫావత్ రాము, మా శక్తి మోహన్, తాటికొండ శ్రీనివాస్ రెడ్డి, కొత్త లక్ష్మణ్, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గరిన కామేశ్వరరావు, రాంబాబు, చామకూరి వీరేగౌడ్, నీల శ్రీనివాస్, గరిణె సతీష్, సుబ్రహ్మణ్యం, వీరవెల్లి వెంకటేశ్వర్లు, కట్ట వెంకటరెడ్డి పాల్గొన్నారు




## ఘనంగా సూర్య అర్చనలు, అభిషేకములు

**మేళ్ళచెర్వు ఏప్రిల్19 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామి శ్రీగోదాభూనీలసమేత శ్రీవెంకటేశ్వర స్వామి శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాలలో ఆదివారం సంధర్భముగా శ్రీ సూర్యదేవునికి అర్చనలు, అభిషేకములు, ఆరాధనలు, సూర్యనమస్కారములు, గోమాతకు ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధన శార్మ, శివధనుంజయశర్మ, నరగిరి నాధుని రంగభట్టరా చార్యులు, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చింత్రియాల గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**చింతలపాలెం (ప్రభాతవార్త) ఏప్రిల్ 19:**



మండలంలోని చింత్రియాల గ్రామంలో కోదాడ పట్టణానికి చెందిన పుల్లూరి కంటి ఆసుపత్రి కి చెందిన వైద్య బృందం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సకినాల తిరుపతిరావు చేతుల మీదగా ప్రారంభించారు. ఈ శిబిరంలో 50 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు పది మందికి ఆపరేషన్ చేయించుకోవాలని సజెషన్ చేశారు. మిగిలిన 40 మందికి కళ్ళజోళ్లను ప్రిపేర్ చేసినట్లు తెలిపారు. పుల్లూరి కంటి ఆసుపత్రి వారు గ్రామంలో ఉచితంగా కంటి వైద్య శిబిరం నిర్వహించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రంజిత్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మండల కమిటీ ఎన్నిక

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 19,ప్రభాత వార్త :**



గ్రామీణ అనుభవ వైద్యుల మండల కమిటీ సమావేశం ఆదివారం పట్ట ణంలోని ముస్లిం షాది ఖానా లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సూర్యాపేట జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సంయుక్త కార్యదర్శి సోము శ్రీనివా స్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కాగా గ్రామీణ వైద్యుల మండల అధ్యక్షుడు అల్వాల అనంత రాము లు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో నూతన గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా సిహెచ్ మదనాచారి ప్రధాన కార్యదర్శిగా జంగం సిద్దుల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రామకృష్ణ, వీర బా బు, మున్నీరు, రమేశ్ , వెంకటే శ్, శ్రీను, రామారావు, రవికుమార్, బాలు,నాగు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లకు దళిత రత్న అవార్డు

**గరిడేపల్లి ఏప్రిల్ 19, ప్రభాతవార్త :**



హైదరాబాద్ రవీంద్రభారతిలో డాక్టర్ జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మాదిగలకు చేసిన సేవను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత నాయకులకు దళితుల కోసం విశిష్ట సేవలు అందించిన వారికి దళిత రత్న అవార్డు ప్రధానం చేశారు. మండలంలోని కాచవారిగూడెం గ్రామానికి చెందిన రాష్ట్ర ఎమ్మార్పీఎస్ కార్యదర్శి, కాచవారి గూడెం మాజీ సర్పంచ్ మిద్దె వెంకటేశ్వర్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య నాయకత్వంలో ఉద్యమంలో పాల్గొన్నారు. వెంకటేశ్వర్లు చేసిన సేవలను గుర్తించి దళిత రత్న అవార్డు ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మిద్దె వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ దళిత రత్న అవార్డు రావడానికి సహకరించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ,ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ గంట సుదర్శన్ ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్మిక అధ్యక్షులు చింతబాబు మాదిగ గారు,జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ ,నేరేడుచర్ల మాజీ జడ్పీటీసీ రాపోలు నర్సయ్య,హుజూర్ నగర్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ రావూరి.విజయ భాస్కర్ మాదిగ ,రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు పిడమర్తి నారాయణ,జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి కస్తాల సైదులు ,టౌన్ అధ్యక్షులు రెడపంగు.రాము, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కస్తాల.రవి, జిల్లాలోని రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల అధ్యక్షులు కార్యకర్తలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉపసర్పంచ్ వార్డు సభ్యులకు శిక్షణ

**పాలకీడు ఏప్రిల్ 19, ప్రభాతవార్త**



పాలకీడు మండలంలో నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు గ్రామపంచాయతీ అభివృద్ధి కార్యక్రమంలో చేయుతగా ఉండి వారు చేయవలసిన బాధ్యత గురించి తెలియపరచడానికి యంపి డిఓ లక్ష్మీ, అధ్యక్షతన పాలకీడు మండలం గుడుగుట్లపాలెం గ్రామంలోని రైతు వేదిక నందు ఐదు రోజుల శిక్షణా కార్యక్రమంలో ట్రైనింగ్ ఆఫీసర్స్ రాజా, రవి, అందరికి అర్థమయ్యే విధంగా, క్లుప్తంగా చెప్పడం జరిగింది. శిక్షణా పొందిన ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్టర్ ఆఫ్ పంచాయతీ రాజ్ ధ్రువీకరణతో అందరికి శిక్షణ సర్టిఫికెట్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకేడు ఎంపిడిఓ, కార్యదర్శులు, జాన్ పహాడ్ దర్గా ఉపసర్పంచ్ రాజు రాథోడ్ తెలంగాణ ఉపసర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు, సజ్జాపురం ఉపసర్పంచ్ కిషన్ నాయక్, ఇతర గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు పాల్గొనడం జరిగింది.రాజు రాథోడ్ మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య మీద అయిన, సర్పంచ్ ఉపసర్పంచ్ మరియు కార్యదర్శి మధ్య బేదాభిప్రాయం ఏర్పడ్డా మండల స్థాయి ప్రభుత్వ అధికారులు చొరవతీసుకొని సమస్యను తొలగించవలసింది గా కోరడం జరిగింది.

# మేడే స్ఫూర్తితో పోరాటాలు చేయాలి



రాజాపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా చేసి హక్కులను హరించాలని చూస్తుందని మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్ ల రద్దుకై పోరాటాలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం రోజున బూరుగు స్వప్న అధ్యక్షతన జరిగిన సిఐటియు రాజాపేట మండల జనరల్ బాడీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలకు సవరణలు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికుల జీవన విధానం మీద, వారి స్థితిగతుల మీద ప్రత్యక్షంగా దాడి చేయాలనే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని, ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థలను ఐసిడిఎస్, ఎల్ఐసి, టెలికం, రవాణా, రైల్వే,రక్షణ రంగాలను ప్రైవేటుపరం చేయాలనే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. కార్మికులు, ప్రజల పోరాటంతో కొంత వెనుకకు తగ్గినా కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కార్మికుల పొట్ట కొట్టే విధంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికుల నడ్డి విరిచే ప్రయత్నం చేస్తుందని వారు అన్నారు. ఈ నేపథ్యంలో అమరవీరుల స్ఫూర్తితో మేడే కార్యక్రమాన్ని పండగలగా జరపాలని పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఉదయమే జెండాలు ఎగరరేసి 9 గంటల వరకు రాజపేట మండల కేంద్రానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు భాగ్యలక్ష్మి, మాధవి, వసంత, పద్మ, యాదగిరి, భాగ్య, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# జై శ్రీరామ్ ఫౌండేషన్ సాయం

రాజపేట ఏప్రిల్ 19, ప్రభాతవా

రాజపేట కు చెందిన ఆడెపు నరహరి ఇటీవల మరణించగా ఆదివారం కుటుంబానికి జైశ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులు రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోయ మధు, మాజీ ఎంపిటిసి దాచేపల్లి రాజు, చలమలపల్లి లక్ష్మణ్, కాకల సిద్ధులు, సాధన బోయిన శంకర్, సకినాల చిరంజీవులు,ఆడేపు రామకిష్టయ్య, ఆడేపు ఉపేందర్, అడేపు శ్రీశైలం,అడేపుశేఖర్, అడేపు గణేష్, ఐలయ్య, చుంచునారాయణ, వెంగల్దాస్ నర్సింలు పాల్గొన్నారు.

# దేవస్థానం లోని దుకాణాలను టెండర్ వేయాలని వినతి

యాదగిరిగుట్ట ఏప్రిల్ 19, (ప్రభాతవార్త ):



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవస్థానంలో గత 30 సంవత్సరాల నుండి కొనసా గుతున్న కొబ్బరి కాయల దుకాణాలను టెండర్ వేయాలని కోరుతూ ఈవో భవాని శంకర్ కు స్థానికులు వెంకటేష్, ప్రవీణ్ కుమార్ లు వినతిపత్రం ద్వారా ఫిర్యాదు చేశారు. దేవస్థానంలో గత 30 సంవత్సరాలుగా టెండర్ ప్రక్రియ లేకుండా దాదాపు 115 కొబ్బరికాయల దుకాణాలు ఉన్నాయని వాటి ద్వారా భక్తులకు ఇష్టం వచ్చిన రీతిగా కొబ్బరికాయ అమ్మ అమ్ముతూ వ్యాపారం చేసుకుంటూ లక్షలు గడించారని ఫిర్యాదుదారులు తెలిపారు. అయితే గత పది సంవత్సరాల క్రితం ఈవో గీతారెడ్డి ఉన్నప్పుడు దేవస్థానాన్ని అభివృద్ధి చేసే క్రమంలో ఈ 115 దుకాణాలను కేవలం 10 దుకాణాలుగా కుదించి వారంతా సిండికేట్ రూపకంగా మారి కొండపైకి వచ్చే భక్తులను మరింత దోచుకోవడమే పరమా వధిగా పెట్టుకున్నారని వారన్నారు. అప్పటినుండి గత 30 సంవత్స రాల నుండి దుకాణాలపై ఉన్న టెండర్ రుసుము కన్నా 30 పెంచుతూ ప్రతి మూడు సంవత్సరాలకు అలా పెంచుకుంటూ వెళుతున్నారని ఇది ఎంతవరకు సబబు కాదని వారన్నారు. దేవస్థానంలో ఉన్న కొబ్బరికాయ దుకాణాలను టెండర్ వేస్తే కోట్లాది రూపాయలు ఆర్జించేదని అన్నారు. కానీ దేవస్థానం అధికారులు టెండర్ వేయకుండా కోట్లాది రూపాయలను గండి కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దేవస్థానం అధికారులు మేల్కొని ఆ కొండపైన గల కొబ్బరికాయల దుకాణాలను టెండర్ చేసి దేవస్థానానికి వచ్చే నష్టాన్ని సమకూ ర్చుకోవాలని కోరుతున్నామని అన్నారు.

# జై శ్రీమన్నారాయణ భక్త బృంద పారాయణం...

రాజాపేట ఏప్రిల్ 19 ప్రభాతవా

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి జై శ్రీమన్నారాయణ భక్త బృందం సామూహిక పారాయణం నిర్వహించారు. శ్రీ లలితా సహస్ర పారాయణం గోవింద నామాలు, హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అనంతరం ఆలయంలోని దేవత మూర్తులకు మంగళహారతి, నివేదన, తీర్థ ప్రసాద వికరణ చేశారు. ఈ కార్యక్రమంలో రంగ లక్ష్మి, పుష్పలత, బిరు భాగ్యలక్ష్మి, బెజుగం స్వప్న, ఉప్పల స్వప్న, రేపాక భాగ్యలక్ష్మి, నాల్ల పద్మ, చామకూర అరుణ తదితరులున్నారు.

# ధాన్యం కొనుగోలు చేయకపోతే ఆందోళన

రాజాపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను అనేక ఇబ్బందులు పెడుతున్నారని రెండు రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రారంభించక పోతే రైతులతో కలిసి ఆందోళన చేయనున్నట్లు ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు హెచ్చరించారు. ఆదివారం రాజాపేట లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఒక రాజపేట ధాన్యం కొనుగోలు కేంద్రంలోని 40 కి పైగా ధాన్యం కుప్పలు రైతులకు సంబంధించినవి వారం రోజుల నుంచి ఉన్నట్లు రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, నీడ లేక అనేక ఇబ్బందులు పడుతూ వడదెబ్బకు రైతులు గురవుతున్నట్లు చెప్పారు. గన్ని సంచులు ఇవ్వకపోవడం, తూర్పారబోసే మిషన్ పనిచేయకపోవడం, కనీసం వ్యవసాయ శాఖ అధికారులు అటువైపు తొంగి చూడకపోవడం ఇంతవరకు న్యాయమని నాలుగు రోజుల క్రితం ఎమ్మెల్యే ఆర్భాటంగా ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ప్రభుత్వం చెబుతున్నట్లుగా రైతులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకపోగా, పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా అవస్థలు పెట్టడం న్యాయం కాదని రైతుల ఉసురు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుందని గుర్రం నర్సింలు అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేసి చిత్తశుద్ధి చాటుకోవాలని లేనిపక్షంలో రైతుల ఆగ్రహానికి పాలకులు గురికాక తప్పదని జోస్యం చెప్పారు. గత కెసిఆర్ పాలనలో ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత నాయకత్వంలో రైతులకు సకాలంలో అవసరమైన రుణాల పంపిణీ రైతుబంధు సేద్యం కోసం సహాయ సహకారాలు అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కెసిఆర్ పాలన రావాలని రైతులు కోరుకుంటున్నట్లు గుర్రం నరసింహులు చెప్పారు. ధాన్యం కొనుగోలు చేసిన మూడు రోజుల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు వేయాలని, దొడ్డు వడ్లకు కూడా మద్దతు ధర చెల్లించాలని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు డిమాండ్ చేశారు.

# ఉపసర్పంచ్ కేదారి సాయం



రాజాపేట ఏప్రిల్ 19 ప్రభాతవార్త

ఇటీవల రాజపేట గ్రామంలో మరణించిన అడేపు నరహరి కుటుంబానికి స్వాతీ చికెన్ సెంటర్ ఉపసర్పంచ్ నెమిలే కేదారి ఆదివారం 50 బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమం లో మిత్రులు నెమలె మహేందర్ గౌడ్, గుర్రం నర్సింలు, నమిలే రమేష్, ఇరేని నవీన్, డాక్టర్ చింతల రవి, ఆడేపు గణేష్, పిండికురా మహేష్, గొల్లెన ప్రశాంత్, సకినాల చిరంజీవులు.లక్షమన్.అడేపు శేఖర్, సీత రమేష్, బండా దత్తు వెంగల్ దాసు నర్సింలు, అన్వర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులు బంద్ కై గ్రామస్తుల విన్నపం

రాజాపేట, ఏప్రిల్ 19 ప్రభాతవా

రాజాపేట మండలం కుర్రారం గ్రామంలో బెల్ట్ షాపులు పూర్తిగా బంద్ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామానికి సంబంధించిన సోషల్ మీడియా గ్రూపులో పలువురు ఇట్టి విషయాన్ని తెలిపారు. గ్రామంలో ఆరు బెల్టు షాపులు ప్రధానంగా ఉన్నాయని వాటిని పూర్తిగా బంధు చేయించాలని బెల్టు షాపుల నిర్వహణతో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నట్లు చెప్పారు. 24 గంటలు మద్యం అందుబాటులో ఉండడంతో ప్రజల డబ్బులు వృధా ఖర్చుతో పాటు ఆరోగ్యం దెబ్బతింటున్నట్టు చెప్పారు. గ్రామంలో గొడవలకు ప్రధాన కారణం తో పాటు, శాంతి లేకుండా పోయిందన్నారు. అక్రమ వ్యాపారంతో అన్ని రకాల ఇబ్బందులు ఉన్నట్లు ప్రజలు తమ అభిప్రాయాన్ని నిర్భయంగా వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేశారు. కుర్రారం గ్రామపంచాయతీ పాలకవర్గం చొరవ చూపాలని కోరుతున్నారు.




# ఆలయం లో ఘనంగా విశేష హోమం



యాదగిరిగుట్ట ఏప్రిల్ 19 (ప్రభాత వార్త ):

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో ఆదివారం సెలవు దినం సందర్భంగా స్వామి అమ్మవార్ల కు విశేష పూజలతో పాటు సుదర్శన హోమాన్నిఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ సందర్భం గా స్వామి అమ్మవార్లకు పంచామృతా లతో అభిషేకించి పట్టు వస్త్రాలను ధరింపజేసి వివిధ రకాల పుష్పమాలికల తో శోభాయ మానంగా అలంకరించి స్వామి అమ్మవార్లను ప్రత్యేక పీఠంపై అధిష్టింప జేశారు. అనంతరం స్వామి వారి ఆలయ మూర్తులకు ఎదురుగా ఘనంగా సుదర్శన హోమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు నిత్య కల్యాణన్ని నిర్వహించారు. హోమంలో లక్ష్మి,నారసింహం, హయగ్రీవం, ఆంజనేయం వంటి దేవతల మూలమంత్రాలతో హావనం నిర్వహించారు. గర్భాలయంలో నిర్వహించిన ఈపూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్వామి అమ్మవార్లకు నారసింహ, లక్ష్మి అష్టోత్తరాలను నిర్వహించా రు అనంతరం స్వామి అమ్మవార్ల ను ప్రత్యేకమైన సేవలో అధిష్టింప చేసి పంచ సూక్త పారాయణం చేస్తూ సాయంత్రం వేళ స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి మంగళ వాయిద్యాలతో భాజభజంత్రీలతో ఊరేగించారు. స్వామి అమ్మవార్ల సేవ కు మంగళహారతుల తో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల ను ప్రధాన ఆలయం నందు అధిష్టింపజేసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాండూర్ వెంకటచార్యులు, సురేంద్రఆ చార్యులు, శ్రీధరచార్యులు, మాధవాచార్యులు,అధికారులు సురేందర్ రెడ్డి, చంద్రమోళి, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన యాదగిరిగుట్ట





యాదగిరిగుట్ట ఏప్రిల్ 19, (ప్రభాతవార్త ):

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవస్థానం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. ఆదివారం సెలవు దినం పురస్కరించుకొని యాదగిరిగుట్ట దేవస్థానం భక్తుల రద్దీ తో నిండి పోయింది. భక్తుల రద్దీతో యాదాద్రి దేవస్థానం కోలా హలంగా కనిపించింది.ఎక్కడ చూసినా భక్తులే కనిపించారు.రద్దీకి తోడు ఎండ వేడిమి కి భక్తులు చాలా ఇబ్బం దులు పడ్డారు.కొండ కింద గల తులసి కాటేజీ విష్ణు పుష్కరిణి అన్నదానం కళ్యాణకట్ట తదితర ప్రాంతాలలో భక్తులు అధిక సంఖ్యలో కనిపించారు.వసతి గదులు పూర్తిగా నిండిపోవ డంతో భక్తులు చెట్ల కింద సేద తీరారు. విష్ణు పుష్కరణలో భక్తులు పుణ్య స్థానాలు ఆచరించి స్వామి అమ్మవార్ల ను దర్శించు కున్నారు. ధర్మ దర్శనం, శీఘ్రదర్శనం, అతి శీఘ్ర దర్శనం క్యూలైన్లలో భక్తులు ఎక్కువ సంఖ్యలో ఉండడంతో చిన్నపిల్లలతో వచ్చిన మహిళలు చాలా ఇబ్బందులు పడ్డారు.భక్తుల రద్దీను దృష్టిలో ఉంచుకొని ఉదయాన్నే క్యులైన్ల లో నిలుచున్నారు. హైదరాబాద్ సికింద్రాబాద్, మహబూబ్ నగర్, కరీంనగర్ వంటి సుదూర ప్రాంతాల నుంచి వచ్చి స్వామి అమ్మవార్ల ను దర్శించుకున్నారు. స్వామి అమ్మవార్ల ను దర్శించుకున్న అనంతరం భక్తులు అన్న దానంలో భోజనం చేశారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం భక్తులు తమ మొక్కులు మొక్కు కున్నారు. కొందరు మొక్కులు తీర్చుకున్నారు. లడ్డు, పులిహోర ప్రసాదాలను విరివిగా విక్రయం చేశారు.

## మహిళా రిజర్వేషన్ లలో బిసిల వాటా తేల్చాలి

**. 18 వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్.**

**సూర్యాపేట, ఏప్రిల్ 19 (ప్రభాత వార్త)**

:మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ కు గాని, ఇండియా కూటమి గాని వ్యతిరేకం కాదని, 18 వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, 2023లోనే ఈ బిల్లు పాస్ అయిందని అయినప్పటికీ 2024 లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి మహిళా రిజర్వేషన్ లు అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా మహిళా రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని,కానీ బీసీ మహిళల కు కూడా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారని,అందుకు బిజెపి ఒప్పుకోలేదని ఆయన అన్నారు. 30 ఏళ్ల నుంచి ఈ బిల్లు పెండింగ్ లో ఉందని, అప్పట్లో శరద్ యాదవ్, లాలు ప్రసాద్ యాదవ్ ములాయం సింగ్ యాదవులు బీసీ మహిళలకు రిజర్వేషన్ లు ఇవ్వాలని బిల్లు కు అడ్డు చెప్పారని అన్నారు. మహిళా రిజర్వేషన్



బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందని బిజెపి దుష్ప్రచారం చేస్తుందని ఆయన అన్నారు. బిసి మహిళకు రిజర్వేషన్ కల్పిస్తేనే తాము ఒప్పుకుంటామని 2023 లో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధి తెలియజేశారని అన్నారు.ఇప్పుడు కొత్తగా బిజెపి ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టి కాంగ్రెస్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని, బిజెపికి చిత్తశుద్ధి ఉంటే మహిళా రిజర్వేషన్లలలో బీసీల వాటా తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు బయ్య మల్లికార్జున్,హమీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

## 37 ఏళ్ల తర్వాత అపూర్వ కలయిక

**తుంగతుర్తి . ఏప్రిల్ 19. ప్రభాతవార్త**

జీవన పయనంలో ఎంతమంది కలిసిన పాఠశాల మిత్రులు ఎప్పటికీ ప్రత్యేకమే. స్నేహ బంధానికి అంతం ఉండదు, పంతాలు పట్టింపులు అసలే ఉండవు. అందుకే పదో తరగతి చదువుకున్న ఎక్కువ మంది పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించుకుంటారు. అలాంటిదే37 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం మండల పరిధిలోని అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988 89 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. తమకు విద్య నేర్పిన గురువులను ప్రత్యేకంగా ఆహ్వానించి సత్కరించారు.37 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆనాటి పాఠశాల రోజులను, గురువుల బోధనలను స్నేహబంధాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు..వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన సుమారు 35 మంది పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ



పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో నలమాస వెంకన్న, బింగి లక్ష్మయ్య, ఈగ శ్రీనివాస్, బింగి వెంకటేశ్వర్లు, కొడకండ్ల శ్రీదేవి, మల్లిపెద్ది శ్రీనివాస్ రెడ్డి, మల్లె ప్రసాద్,మధురాంరెడ్డి, మల్లారెడ్డి, సత్యనారాయణ, యాదగిరి, రవిచంద్రారెడ్డి ,కృష్ణయ్య , నరసయ్య,వాణి, సుధారాణి, సరోజ, అరుణ,బోజ్జమ్మ, జ్యోతి, హేమలత, సుకన్య, స్వరూప, నరసమ్మ, వినోద,రమేష్ , రామిని వెంకటేశ్వర్లు, రామకృష్ణారెడ్డి, లింగయ్య, ఇద్దయ్య, తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి సమగ్ర కేంద్రశాసన చట్టం చేయాలి

**తుంగతుర్తి . ఏప్రిల్ 19. ప్రభాతవార్త**

దేశంలో ఉన్న 20 కోట్ల వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి సమగ్ర కేంద్ర శాసన చట్టం చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లిసైదులు డిమాండ్ చేశారు.ఆదివారం తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామంలో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ దేశానికి తిండి పెడుతూ సంపదను సృష్టిస్తున్న వ్యవసాయ కార్మికుల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలునిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.రాష్ట్రంలో 31 లక్షల భూమి ఉందనిప్రతి కుటుంబానికి మూడు ఎకరాల చొప్పున ఇవ్వాల్సి ఉందన్నారు. లక్షలాదిమందికి ఇల్లు, ఇండ్ల స్థలాలు లేక ప్రభుత్వం ఇస్తుందని ఆశతో ఎదురుచూస్తున్నప్పటికీ పాలకులు పేదలకు ఇల్లు కట్టించిన పాపాన పోలేదన్నారు. రాష్ట్ర ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీ స్కీములను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న నేటికి ఇచ్చిన హామీని అమలు చేయలేదని ఆరోపించారు. ఉపాధి కూలీలకు 200 రోజులు పనులు కల్పించి, రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస వేతన చట్టాన్ని అమలు చేసి పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికుల వేతనాలు పెంచాలని కోరారు. పేదల అధీనంలో ఉన్న భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని కోరారు. పాలకవర్గాలు సంక్షేమం పేరుతో ఓట్లను దండుకుంటూ అధికారంలోకి వచ్చాక సంక్షేమరంగాన్ని సమాధి చేస్తుందన్నారు. వ్యవసాయ రంగంలో యాంత్రికరణ వలనపని దినాలు తగ్గిపోయి కూలీలు దుర్భర జీవితాన్ని



గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో నూటికి 70 శాతం గా ఉన్న వ్యవసాయ కార్మికులు, పేద రైతులు పుట్టెడు కష్టంతో సంపదను సృష్టిస్తూ ప్రయత్నం సమాజానికి భోజనం పెడుతున్న వీరికిఉండటానికి ఇల్లు, జబ్బు చేస్తే వైద్యం, పిల్లలు చదవాలంటే విద్య అందుబాటులో లేదన్నారు. వీటితో పాటు అతివృష్టి అనావృష్టి వల్ల కూలీలకు పనులు లేక సుదూర ప్రాంతాలకు వలస వెళ్లి రోడ్డు ప్రమాదాలకు గురై చనిపోతున్నారని అన్నారు. ఈ ఈ మహా సభలో జాజిగల్ల ముత్తయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు గౌరోజు గోవిందా ,సిఐటియు జిల్లా నాయకులు బుర్ర శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం, మాజీ జెడ్పిటిసి తాటి విజయమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మిట్టపల్లి లక్షి ్మ, దేవరకొండ యాదగిరి, శిగ శ్రీను, జాజిగల్ల ముత్తయ్య రైతు సంఘం మండల కార్యదర్శి మరిపెద్ది యాదగిరి, జాజిగల్లా నాగయ్య, కొల్లూరి ముత్తయ్య, సర్వయ్య, ప్రజానాట్యమండలి నాయకురాలు తప్పెట్లసుజాత, కొల్లూరి ముత్తయ్య, లక్కాకుల శీను తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల ను గ్రామస్థాయిలో బలోపేతం చేయాలి

**తుంగతుర్తి. ఏప్రిల్ 19. ప్రభాతవార్త**

ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి అనుబంధ సంఘాల బలపేతానికి కృషి చేయాలని ఎం ఎస్ పి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన నియోజకవర్గస్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో దండోరా ఉద్యమ పోరాట ఫలితంగా జాతి ఆత్మగౌరవంతో పాటు 33 సం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించుకున్నామని అన్నారు. జాతితోపాటు సబ్బండ వర్గాల ప్రజల కోసం మందకృష్ణ మాదిగ తీసుకునె భవిష్యత్ ఉద్యోమ పోరాటాలకు సబ్బండ వర్గాల ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణనలో మాదిగ కులం 10.3 శాతం ఉన్నదని స్పష్టం అయినదని అన్నారు. కాబట్టి గతంలో మందకృష్ణ మాదిగ చెప్పిన విధంగా మాదిగ సామాజిక వర్గానికి న్యాయ బద్ధంగా రావాల్సిన 11 శాతం రిజర్వేషన్ ను కల్పించాలని తెలియజేశారు. అనుబంధ సంఘాల బలోపేదానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా కన్వీనర్ ఏపూరి రాజు,బొజ్జ సైదులు మాదిగ,ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి పాల్వాయి బాలయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ నూతనకల్ మండల అధ్యక్షులు గంగాదారి లక్షీ ్మకాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మద్దిరాల మండల ఇంచార్జి కొడిశాల లింగయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు



# సూర్యాపేట వార్త



## మూడు శతబ్దాల జ్ఞాపకాల జాతర

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 19 (ప్రభాత వార్త):**



జాజిరెడ్డిగూడెం మండల కేంద్రం అర్వపల్లిలోని విజ్ఞాన్ స్కూల్ ఉన్నత పాఠశాల 199596 ఎస్ఎస్సీ బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం 30 వసంతాలు పూర్తైన సందర్భంగా పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. పాత స్నేహితులు మళ్లీ కలుసుకుని ఆనందాన్ని పంచుకుంటూ పాఠశాల రోజుల జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా అకాల మరణం చెందిన ఉపాధ్యాయులు, సహ విద్యార్థులకు నివాళులు అర్పించి వారి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. చిన్ననాటి చిలిపి చేష్టలు, సరదా సంభాషణలు గుర్తుచేసుకుంటూ గురువుల గొప్పతనాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రత్నం లక్ష్మాజి, కుంభం రామూర్తి, దబ్బేటి యాదగిరి, కరుణాకర్, సత్యనారాయణ రెడ్డి, డి నాగరాజు, భద్రయ్య పాల్గొన్నారు. అలాగే విద్యార్థులు రత్నం ప్రశాంత్, ఎం కృష్ణమూర్తి, కొమారు శ్రీనివాస్, అంకిరెడ్డి సుదర్శన్, పి యుగేందర్, కిరణ్, కే మల్లేష్, కే శ్యామ్ సుందర్, దామోదర్, వల్లాల కృష్ణమూర్తి, శ్రీనివాస చారి, జ్యోతి, రమాదేవి, ఉమాదేవి, రజిత, సులోచన, పద్మ, బి అరుణ, పి అరుణ, మునివర్ష బేగం, మాధవి, సంధ్య, గోపి, పి రాజు, కే కిరణ్, శ్రీనివాస రెడ్డి, పి వెంకన్న, జానీ, పి శ్రీను, గింజల గౌతమ్ రెడ్డి, నిమ్మల యాదగిరి, మద్ది వీరయ్య, యస్ కిషోర్, రాము తదితరులు పాల్గొన్నారు

## అక్షయ తృతీయ సందర్భంగా సూర్యనారాయణ స్వామి దర్శనానికి భక్తుల రద్దీ

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 19 (ప్రభాత వార్త):**



అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో అక్షయ తృతీయ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పర్వదినం కావడంతో ఉదయం నుంచే ఆలయానికి భక్తుల రాకపోకలు పెరిగి భక్తి వాతావరణం నెలకొంది.మధ్యాహ్నం 12 గంటలకు మహాసౌరవం నిర్వహించగా భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకులు కాకులారపు రజిత, జనార్ధన స్వామి, గణపురం నరేష్, యంజల యాదగిరి, భీం పాండే, అంకిత్ పాండే తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**..నూతనకల్..ఏప్రిల్ 19 ప్రభాతవార్త.**

.మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి, కొలగాని శంకర్,మాదిరెడ్డి క్రాంతి,వీరబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ చిత్రపటానికి పాలభిషేకం

**మోత్కూర్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త**

మోత్కూరు లోని బిక్కేరు వాగులోకి కాళేశ్వరం ప్రాజెక్టు నుండి వందల కిలోమీటర్ల వరకు ప్రవహించి మోత్కూరు చేరుకున్న నీటితో కాళేశ్వర జలాలతో కాళేశ్వర నిర్మాత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు..డా"గాదరి కిషోర్ కుమార్ చిత్రపటానికి జలాభిషేకం, పులాభిషేకం మోత్కూరు టిఆర్ఎస్ నాయకులు ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి,మున్సిపల్ అధ్యక్షులు జంగ శ్రీను మాట్లాడుతూ 14 సంవత్సరాలు ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించి రైతులు బాధ చూడలేక కాళేశ్వరం ప్రాజెక్టు కడితే,ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు మీద కూలిపోయింది తప్పుడు ప్రచారం సిగ్గు చేటు. ఎండ కాలం లో కూడా కాళేశ్వరం నీళ్లు మోత్కూరు వరకు వచ్చాయంటే ఇది కేసీఆర్ గారి కృషిపాలితమే అని అన్నారు.ఇకనైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్ధి తెచ్చుకొని రైతులకు,ప్రజలకు మేలు చేసే పనులు చెయ్యాలని ఇతవు పలికారు ఈ కార్యక్రమంలో తిళిళీ మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్,కౌన్సిలర్ నల్ల మధు,మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్,రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు కొండ సోమల్లు, దాసరి తిరుమలేష్,జిల్లా నాయకులు మర్రి అనిల్, కూరెళ్ళ పరమేష్,మాజీ సర్పంచ్ బయ్యాని పిచ్చయ్య,మాజీ ఎంపీటీసీ పనుగల్ల విష్ణు,నాయకులు నల్ల ప్రభాకర్,పురుగుల మల్లయ్య,మన్నె భీమయ్య,గుంటీ దేవా, బోడ శ్రీను,చేతరాశి వెంకన్న, అన్నందాసు విద్యాసాగర్,యశ్వంత్ చారి,వర్రె రాములు,జంగ సతీష్,జంగ శివ,చుక్క అశోక్,కూరెళ్ళ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీ కొట్టిన లారీ నలుగురికి గాయాలు

**మోత్కూరు ఏప్రిల్ 19 ప్రభాతవార్త**



మోత్కూర్ మండలం పాటిమట్ల క్రాస్ రోడ్డు వద్ద ఆటోను లారీ వెనక నుండి ఢీకొనడంతో నలుగురికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఆటో మోత్కూరు నుండి చౌళ్లరామారం వెళుతుండగా పాటిమట్ల మూలమలుపు వద్ద ఆగి ఉన్న ఆటోను అనాజిపురం వైపునుండి వస్తున్న లారీ ఆటోను వెనక నుండి ఢీకొనడంతో అక్కడే నిలుచున్న ఇద్దరి పై ఆటో పడింది. సంఘటనలో మొత్తం నలుగురు గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి108 అంబులెన్స్ ద్వారా గాయపడిన వారిని ఆసుపత్రికి పంపించారు.

## సృష్టికి మూలం ఆది జాంబవంతుడు

**గుండాల ,ఏప్రిల్ 19 ప్రభాతవార్త**



:గుండాల గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యం, కుల ఐక్యతకు ప్రతీకగా నిలిచేలా శ్రీ స్వయంబు ఆది జాంబవ ఆలయ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం నిర్వహించిన సన్నాహక సమావేశం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించింది. కుల పెద్దలు, గ్రామ పెద్దలు ఒకే వేదికపైకి చేరి, జూన్ 07 నుంచి 11 వరకు ఐదు రోజుల పాటు ఆది జాంబవుని విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ సన్నాహక సమావేశానికి జాతీయ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బోసుపల్లి ప్రతాప్, ప్రముఖ పరిశోధకులు ప్రొఫెసర్ ఎక్కిరాల వెంకట నరసయ్య, విగ్రహ రూప శిల్పి చింత స్వామి ముఖ్య అతిథులుగా హాజరైనారు .వీరితో పాటు విగ్రహ శిల్పులు వెంకట నరసింహ స్వామి, మాదిగ కుల గురువులు నాదదీపం మహేష్, నాదదీపం మల్లేష్ పాల్గొని ఆది జాంబవంతుని గొప్పతనాన్ని వివరించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఎక్కిరాల వెంకట నరసయ్య మాట్లాడుతూ, సృష్టికి మూలపురుషుడిగా ఆది జాంబవంతుడు నిలిచాడని, భూమి ఆవిర్భావానికి ముందే జన్మించిన మహనీయుడి చరిత్రను నేటి తరానికి తెలియజేయడం అత్యంత అవసరమ న్నా రు. ప్రతి గ్రామంలో ఆది జాంబవంతుని విగ్రహాలను ప్రతిష్ఠించి మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.ఈ మహోత్సవాలు గుండాల గ్రామాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా నిలబెట్టడమే కాకుండా, కుల ఐక్యతకు కొత్త దిశను చూపనున్నాయని గ్రామ పెద్దలు విశ్వాసం వ్యక్తం చేశారు

## ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో ప్రైవేటు వైద్య సేవలు

**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 19 ప్రభాతవార్త,**



ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో అంగడి బజార్లో ప్రతి ఆదివారం బుధవారం శుక్రవారం ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నా రెండు గంటల వరకు ప్రవేట్ వైద్య సేవలు, డాక్టర్ బడక సురేష్ ,ఎంబిబిఎస్, ఎండి జనరల్ ఫిజీషియన్ ,సీనియర్ ప్రెసిడెంట్ డాక్టర్ గాంధీ హాస్పిటల్ నుండి వస్తారని తెలిపారు, ఈ సందర్భంగా డాక్టర్స్ గుండె, షుగర్, థైరాయిడ్ ,ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు ప్రత్యేకంగా చూపబడునని తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి అండగా సర్పంచ్ బొర్ర రమేష్

**బీబీనగర్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**

:మండలంలోని రాయరావుపేట గ్రామానికి చెందిన పాండాల బాల్ నరసింహ్మా గౌడ్ అకస్మాత్తుగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆ గ్రామ సర్పంచ్ బొర్ర రమేష్ వెంటనే బాల్ నరసింహ్మా గౌడ్ ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. బాల్ నరసింహ్మా కుటుంబానికి అండగా ఉంటానని తెలిపి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొర్ర గండయ్య, మాజీ ఉపసర్పంచ్ యర్కల ఎల్లయ్య గౌడ్, ఉపసర్పంచ్ యర్కల శివ నాగరాజు గౌడ్, వార్డు సభ్యులు పాండాల వేదన హరి, బొర్ర సత్య లక్ష్మి ్మ వెంకటేష్, తిప్పర బోయిన జంగమ్మ జంగయ్య, చినాల రాజు, మాజీ వార్డు సభ్యులు రంగోల్ల జంగయ్య, నాయకులు జెట్టోజి బ్రహ్మాచారి,యర్కల సుదర్శన్, పాండాల సురేష్ గౌడ్, సంకూరి గణేష్ తదితరులు ఉన్నారు

## కారు బైకును ఢీకొని ఒక మృతి ముగ్గురికి గాయాలు



**మోత్కూర్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త**

మోత్కూర్ మండలం మండలం పాలడుగు గ్రామం హైవే రోడ్డుపై కారు బైక్ ను ఢీ కొట్టడంతో ఒక వ్యక్తి మృతి చెందాడు. అదుపుతప్పిన కారు అటుగా వెళుతున్న ఆటోను తగిలి ముగ్గురికి గాయాలయ్యా యి. గ్రామస్తులు తెలిపి వివరాలు ప్రకారం వలిగొండ వైపు నుండి వేగంగా వచ్చిన కారు బైకుపై సర్వీస్ రోడ్డుకుఅవతలి వెళ్తున్న సమయంలో బైకు పై వెళుతున్న వలిగొండ మండలం దుప్పిల్లి గ్రామానికి చెందిన ముక్కెర చంద్రయ్య( 70) అక్కడికక్కడే మృతి చెందాడు. అదుపుతప్పిన కారు అటుగా వెళుతున్న ఆటో ఢీ కొట్టడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

## మొట్టమొదటగా పోతిరెడ్డిపల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ సత్యనారాయణ

**,ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 19 ప్రభాతవార్త,**

మండలంలో పోతిరెడ్డిపల్లి గ్రామంలో మొట్టమొదటగా ఐకెపి సెంటర్ మహిళా సంఘాల ఆధ్వర్యంలో సర్పంచ్ నాగుల సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎలక్షన్లో హామీని నెరవేర్చునందుకు ఎమ్మెల్యే సహకారంతో దాన్యం కొనుగోలు కేంద్రం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు మహిళా సంఘాలు బాధ్యతతో ఉండి గ్రామానికి పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. గ్రామానికి వచ్చిన రైతులు రావడంతో ఆనందంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెట్టు లలిత, వార్డు మెంబర్లు ,మహిళా సంఘం నాయకులు, అఖిలపక్ష పార్టీల నాయకులు, పాల్గొన్నారు






## నోముల నవీన్ కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు



**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 19 (ప్రభాత వార్త):**

అర్వపల్లి గ్రామానికి చెందిన నోముల పుల్లయ్య భార్య పుష్పలత ఆకస్మిక అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె కుమారుడు నోముల నవీన్ కుటుంబాన్ని స్నేహితులు పరామర్శించారు. నవీన్ చిన్ననాటి ఎస్ఎస్సీ బ్యాచ్ (2011-12) శ్రీ చైతన్య భారతి అర్వపల్లి పూర్వ విద్యార్థులు కలిసి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా నవీన్‌కు రూ.18,000 ఆర్థిక సహాయం అందజేసి తమ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కె .శ్రీకాంత్, వై .శ్రీకాంత్, ఆర్ నవీన్, కె .సతీష్, సీ ఏచ్ .సురేష్, డి నవీన్, కె .కార్తీక్, బి .నాగరాజు, ఇ కోటీ, డి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్యాపేట, ఏప్రిల్ 19 (ప్రభాత వార్త)**



: ఆర్.కె.ఎల్.కే డిగ్రీ కళాశాలలో 30 సంవత్సరాల క్రితం డిగ్రీ పూర్తి చేసిన తెలుగు మీడియం విద్యార్థులు,విద్యార్థినీలు ఆదివారం సూర్యాపేట పట్టణంలోని ఆర్ కే ఎల్ కే కళాశాలలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మూడు దశాబ్దాల క్రితం కళాశాలలో గడిపిన మధురమైన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు.వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఒకేచోట చేరి ఆనాటి అనుభవాలను పంచుకుంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సమ్మేళనంలో కారింగుల శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, అజిత్, గిరి, ఉష, సుష్మ, గురునాథం, శ్రీధర్, నరసింహారావు, శంకర్, రఘు, సుధీర్, రవి, రమేష్, సునీత, శశికళ, విద్య, రజిత, విజయ తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**ఆత్మకూరు ఎం ఏప్రిల్ 19 ప్రభాతవార్త**



ఆత్మకూరు ఎం మండలంలో పల్లెర్ల గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు సోలిపురం ముత్యంరెడ్డి 75 మరణించిన కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, పార్టీ నాయకులు,ఆదివారం నాడు పెద్ద కుమారుడు సోలిపురం ముత్యం రెడ్డి ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, సీనియర్ నాయకుడు కోరే భిక్షపతి, మాజీ సర్పంచ్ నాయిని నరసింహారెడ్డి, సోలిపురం వెంక రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మండలి చైర్మన్ గుత్తాకు శబరిమల అయ్యప్ప ప్రసాదం అందజేత

చిట్యాల రూరల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని తన నివాసానికి వచ్చిన తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పల్లపు బుద్ధుడు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా చైర్మన్ కు శాలువా కప్పి శబరిమల అయ్యప్ప స్వామి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, వార్డు సభ్యులు జన్నపాల శ్రీను, ఎలిమినేటి హరిప్రసాద్ రెడ్డి, మేడబోయిన శ్రీను, కురపాటి లింగయ్య, మర్రి రమేష్, గంగాపురం వెంకటేశం, గోపగోని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

చిట్యాల రూరల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :




రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రైస్ మిల్లర్లకు, రైతులకు సంబంధం లేకుండా నేరుగా మద్దతు ధరతో కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అరూరి శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం రైతు సంఘం నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాల్లో రైతులకు అవసరమైన తార్పాలిన్ పట్టాలు, మంచినీటి వసతి, టెంట్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు సుర్కంటి మోహన్ రెడ్డి, వార్డు మెంబర్ నాతి కిరణ్, ఆడెపు రమేష్, కందాటి యాదిరెడ్డి, పోలగోని శివ, అరూరి శంకరయ్య, అరూరి రామచంద్రం, దేవరపల్లి జంగారెడ్డి, దేశగోని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన కమ్యూనిస్టు బుచ్చిరెడ్డి.. సీపీఎం నాయకుల నివాళి

చిట్యాల రూరల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :



కడవరకు ఎర్రజెండాకే అంకితమై పనిచేసిన నిజమైన కమ్యూనిస్టు బుచ్చిరెడ్డి అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మల్లం మహేష్ అన్నారు. చిట్యాల మండలం బొంగోనిచెర్వు గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు నల్ల బుచ్చిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా కుటుంబ సభ్యులు ఆదివారం నిర్వహించిన దశదిన కర్మకు వారు సీపీఎం నాయకులతో కలిసి హాజరై ఆయన చిత్రపటం వద్ద పూలు వేసి అంజలి ఘటించి మాట్లాడారు. సీపీఎం గ్రామశాఖ కార్యదర్శిగా, సీఐటీయూ నాయకుడిగా పనిచేసిన బుచ్చిరెడ్డి సేవలు మరువలేనివని కొనియాడారు. కార్మికుల హక్కుల కోసం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన పోరాటాలు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు అరూరి శ్రీను, నెలికంటి నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఆడెపు రమేష్, ఆవుల కృష్ణయ్య, కుటుంబ సభ్యులు నల్ల ప్రమీల, జనార్ధన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దోస్త్ చేద్దామా..!

### డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### మొదటి విడత రిజిస్ట్రేషన్ చివరి తేదీ మే 7

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాలు వెలువడిన మూడు రోజులకే రాబోయే విద్యాసంవత్సరం (2026-27)లో డిగ్రీ ప్రవేశాలకు సంబంధించిన దోస్త్2026 నోటిఫికేషన్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి ఈ నెల 13న విడుదల చేసింది. దీంతో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ఉమ్మడి జిల్లాలోని పలువురు విద్యార్థులు రెగ్యులర్ డిగ్రీ ప్రవేశాల ప్రక్రియకు సన్నద్ధమవుతున్నారు. విద్యార్థులు తమకు నచ్చిన కోర్సులు, కళాశాలలను ప్రాధాన్యత క్రమంలో ఎంపిక చేసుకుని అధికారిక వెబ్‌సైట్ www.dost.cgg.gov. లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఒకే రిజిస్ట్రేషన్‌తో రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాల పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు పొందే అవకాశం ఉంది.

### మూడు విడతల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ...

దోస్త్ ప్రవేశాలు మూడు విడతల్లో ఈ నెల 15 నుంచి జూన్ 27 వరకు కొనసాగనున్నాయి. విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న కోర్సులకు దరఖాస్తు చేసుకోవచ్చు. మొదటి విడతలో (రూ.200 ఫీజుతో) రిజిస్ట్రేషన్లు ఏప్రిల్ 15 నుంచి మే 7 వరకు, వెబ్ ఆప్షన్లు ఏప్రిల్ 30 నుంచి మే 8 వరకు, సీట్ల కేటాయింపు మే 14న జరుగుతుంది. రెండో విడతలో (రూ.400 ఫీజుతో) రిజిస్ట్రేషన్లు, వెబ్ ఆప్షన్లు, సీట్ల కేటాయింపు మే 15 నుంచి మే 30 వరకు నిర్వహిస్తారు. మూడో విడతలో (రూ.400 ఫీజుతో) రిజిస్ట్రేషన్లు, వెబ్ ఆప్షన్లు, సీట్ల కేటాయింపు మే 31 నుంచి జూన్ 20 వరకు జరుగుతాయి. సీట్లు పొందిన విద్యార్థులు ఆన్‌లైన్‌లోనే రిపోర్ట్ చేయవచ్చు. జూన్ 29, 30 తేదీల్లో ఆయా కళాశాలల్లో నూతన విద్యార్థులకు ఓరియెంటేషన్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జూలై 1 నుంచి మొదటి సెమిస్టర్ తరగతులు ప్రారంభమవుతాయి.

### సమర్పించాల్సిన ధ్రువపత్రాలివే...

డిగ్రీలో ప్రవేశాలు పొందే విద్యార్థులు ముందుగానే సంబంధిత ధ్రువపత్రాలను సిద్ధం చేసుకోవాలి. ఇంటర్ మార్కుల మెమో, 1 నుంచి 10 తరగతుల బోనాఫైడ్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు, కుల, నివాస, ఆదాయ ధ్రువపత్రాలు, చిరునామా, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్, కలర్ ఫోటో, క్రీడలు, ఎన్‌సీసీ వంటి అదనపు అర్హతల ధ్రువపత్రాలు ఉంటే సిద్ధంగా ఉంచుకోవాలి.

### రిజిస్ట్రేషన్ చేసే విధానమిలా..

విద్యార్థులు ముందుగా క్యాండిడేట్ ప్రీరిజిస్ట్రేషన్ ద్వారా దోస్త్ ఐడీని పొందాలి. అనంతరం దరఖాస్తు ఫీజు చెల్లించి పిన్ నంబర్ తీసుకోవాలి. ఈ పిన్‌ను ప్రవేశ ప్రక్రియ పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచాలి. దోస్త్ ఐడీ, పిన్ ఆధారంగా పోర్టల్‌లో లాగిన్ అయి ఆన్‌లైన్‌లో దరఖాస్తు పూర్తి చేయాలి. మొబైల్ యాప్ ద్వారా లేదా సమీపంలోని మీ సేవ కేంద్రాలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల సహాయ కేంద్రాల్లో కూడా నమోదు చేసుకోవచ్చు. దోస్త్ నమోదులో ఓటీపీ కీలకమైనది కావడంతో మొబైల్ నంబర్ ఆధార్‌కు అనుసంధానమై ఉండాలి.

### లాగిన్ అవ్వాలిలా..

దోస్త్ ఐడీ, పిన్ ద్వారా లాగిన్ అయి ఆసక్తి ఉన్న కోర్సులు, కళాశాలలను ఎంపిక చేసి వెబ్ ఆప్షన్లు నమోదు చేయాలి. సీట్ల కేటాయింపు అనంతరం ఆన్‌లైన్‌లో రిపోర్ట్ చేయవచ్చు. అనంతరం నిర్ణీత తేదీల్లో ఆయా కళాశాలల్లో ధ్రువపత్రాలను సమర్పించాలి.

# అనుమతులు లేకుండానే షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణం

### కోర్టు వివాదంలో పబ్లిక్ క్లబ్ స్థలం
### న్యాయస్థానం ఆదేశాలు ఆదేశాలు బేఖాతరు
### చర్యలు పట్టని మున్సిపల్ అధికారులు



**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** హుజూర్ నగర్ పట్ట ణంలో ప్రధాన రహదారి నడిబొడ్డు లో పబ్లిక్ క్లబ్ స్థలంలో విచ్చలవిడి గా చేస్తు న్న అక్రమ నిర్మాణాలకు అడ్డు లేకుండా పోయింది. పబ్లిక్ స్థలం విషయంలో పట్టణంలో ఒక ప్రముఖ వ్యక్తికి, పబ్లిక్ క్లబ్ పాలక నిర్వాహకులకు కొన్ని సంవత్సరా లుగా కోర్టు లో వివాదం ఉండగా ఈ ప్రదేశంలో ఎలాంటి కట్టడాలు చేయవద్దని కోర్ట్ ఆదే శాలు ఉన్న కొంతమంది వ్యాపారులు రాజకీయ నాయకులు సిండికేట్ గా మారి కోట్ల రూపాయల విలువైన స్థలాన్ని ఆక్ర పబ్లిక్ క్లబ్ ముందు భాగం స్థలాన్ని ఆక్ర మించుకొని మున్సి పల్ శాఖ, టౌన్ ప్లానింగ్ అనుమ తులు లేకుండానే యదేచ్ఛగా 17 షాపింగ్ కాంప్లె క్స్ లు నిర్మిస్తున్నారు మున్సిపల్ శాఖ అనుమతి లేకుండా నే ఇక్కడ పూర్తిస్థాయిలో ఇక్కడ నిర్మాణాలు చేపట్టి, ఫుట్ పాత్ పైనే వ్యాపారాల నిర్వహణ నీటి కోసం బోర్లు వేస్తూ రేకుల షెడ్లు పరచి ప్రధాన రహదారిని, ప్రధాన డ్రైనేజీని ఆక్రమిస్తు నిర్మాణాలు చేపట్టి పూర్తి కావస్తున్న అడ్డుకునే పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడు. కాయ కష్టం చేసుకుని పోగు చేసుకున్న సొమ్ము తో సామా న్యులు ఇల్లు కట్టుకునేటప్పు డు అనుమతులు లేవంటూ హంగామా చేసే మున్సిపల్ అధికారులు పబ్లిక్ గా ప్రధాన రహదారిపై ఎలాంటి అనుమ తి లేకుండానే నిర్మిస్తున్న అక్రమ కట్టడాల విషయంలో ఎందుకు నోరు మెదపడం లేదు, నిద్రపోతున్నారా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం పట్టణం లో ప్రధాన చర్చగా మారిం ది. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అవినీతి కి పాల్పడుతూ ఈ నిర్మాణాల విషయంలో చూసి చూడనట్లుగా వ్యవహరిస్తు న్నారని, ఉన్నతాధికారుల ఒత్తిడి వస్తే నోటీసులు ఇచ్చి చేతులు దులుపు కుంటున్నారే తప్ప హైదరాబాదులో హైడ్రా మాదిరిగా స్పందించి అక్రమ నిర్మాణాలను ఎందుకు కూల్చి వేయడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ అను మతి లేకుండా నిర్మాణాలు చేస్తున్న వారిలో ప్రభుత్వ ఉద్యో గులు, వివిధ పార్టీల నాయకులు, పెద్ద పెద్ద వ్యాపారులు ఉన్నట్లు వార్తలు వినవస్తున్నాయి. మున్సి పాలిటీ చట్టం ప్రకారం ముందస్తు అనుమతి తీసుకొని పట్టణం లో నిర్మాణం చేపట్టాల్సి ఉండగా రాజకీయ ఆర్థిక అండ దండలతో కొంతమంది విచ్చల విడిగా పట్టణం లో ఇష్టం వచ్చి నట్లుగా వ్యవహరిస్తున్న చర్యలు తీసుకోకపోవడం పై మున్సిపల్ అధికారులను తప్పు పడుతున్నా రు. కోర్టు స్టే ఉన్న పబ్లిక్ క్లబ్ ముందు భాగంలో నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవా లని పబ్లిక్ క్లబ్ నిర్వాహ కులు పలుమార్లు మున్సిపల్ అధికారు లకు, జిల్లా కలెక్టర్ దృష్టికి సమ స్యలు తీసుకు వెళ్లిన అధికారులు స్పందించడం లేదని తెలుస్తుంది. ఇప్పటికే ప్రధాన రహదారిపై ఫుట్ పాత్ ల ఆక్రమణ, లేఅవుట్ స్థలాల లో అక్రమ నిర్మాణాలు అడ్డుకోకపోతే మున్సిపాలిటీ పరిధిలో మరింత కబ్జాలు పెరిగి వీటితో పాటు గత గ్రామ పంచాయతీ మున్సిపల్ లేఅవుట్ల ప్రభుత్వ స్థలాలు కనుమరుగే పరిస్థితి దాపురి స్తుందని పలువురు హెచ్చరి స్తున్నారు. అధికారులు ఈ విషయంలో ఇప్పటికైన చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలు కూల్చివేయాలని, కోర్టు ఆర్డర్ ను అమలు చేయడంతో పాటు ఫుట్ పాత్ లు, మున్సిపల్ స్థలాలు కాపా డాలని ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మేధావులు కోరుతున్నారు.



### మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ వివరణ



ఈ అక్రమ నిర్మాణ విషయంలో మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసు ను వివరణ కోరగా అక్రమ నిర్మాణాల విషయం లో క్లబ్ నిర్వా హకులు కొంతమం ది తమకు అను మతులు లేకుండా కోర్టు వివాదం లో ఉన్న స్థలంలో నిర్మాణాలు చేపడు తున్నారని తెలిపారని వారికి నోటీసులు అందించా మని, మున్సిపల్ యాక్ట్ చట్ట ప్రకారంచర్యలు తీసుకుంటా మని తెలిపారు

# మహిళా బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదు

దక్షిణాది రాష్ట్రాలను దెబ్బతీసే డి లిమిటేషన్ కు మాత్రమే వ్యతిరేకం..

మహిళల అభివృద్ధికి అప్పుడు ఇప్పుడు పాటుపడేది కాంగ్రెస్ మాత్రమే..

కుల, మతాలతో రాజకీయం చేసే బీజేపి కాంగ్రెస్ పై కుట్ర చేస్తుంది.

.సూర్యాపేట, ఏప్రిల్ 19 (ప్రభాతవార్త):

మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని, అయితే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే విధంగా ఉన్న డిలిమిటేషన్ ప్రక్రియపైనే తమ అభ్యంతరం అని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వర్‌రావు స్పష్టం చేశారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, మహిళా బిల్లు ఆమోదం పొందకపోవడానికి కాంగ్రెస్ కారణమని బీజేపీ చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ మరియు మిత్రపక్షాలపై బురదజల్లేందుకు బీజేపీ ఈ అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకుంటోందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు డిలిమిటేషన్ అంశాన్ని కలిపి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందన్నారు. మహిళా బిల్లును వేర్వేరుగా ప్రవేశపెడితే కాంగ్రెస్ తప్పకుండా మద్దతు ఇస్తుందని తెలిపారు. మహిళల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే బీజేపీ తమ పార్టీ నుంచే అధిక సంఖ్యలో మహిళలకు అవకాశాలు కల్పించాల్సి ఉందని, ప్రస్తుతం పార్లమెంట్, రాజ్యసభల్లో మహిళల ప్రాతినిధ్యం తక్కువగా ఉందని విమర్శించారు. ఎన్నికల సమయంలో



మాత్రమే మహిళా బిల్లును ముందుకు తెచ్చి రాజకీయ ప్రయోజనాలు పొందాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. మహిళల సాధికారతకు కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మకంగా కట్టుబడి ఉందని, విద్యా హక్కు చట్టం, భూసంస్కరణలు, రాజభరణాల రద్దు వంటి కీలక నిర్ణయాలు తీసుకువచ్చిందని గుర్తుచేశారు. మహిళలను ప్రధానమంత్రి, లోక్‌సభ స్పీకర్, యూపీఏ చైర్‌పర్సన్ వంటి అత్యున్నత పదవుల్లో నిలిపిన ఘనత కాంగ్రెస్‌కే చెందుతుందని అన్నారు. దక్షిణాది రాష్ట్రాల హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పోరాడుతుందని, బీజేపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు యండి అంజద్ అలీ, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, ఛివ్వెంల మండల అధ్యక్షుడు దారావత్ వీరన్న నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, వాణిజ్య సెల్ చైర్మన్ కక్కిరేణి శ్రీనివాస్, కార్యదర్శి నాగుల వాసు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్న మధుకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు అన్నమయ్య రాము, సేవాదళ్ చీఫ్ ఆలేటి మాణిక్యం, కౌన్సిలర్లు చిలుముల సునీల్ రెడ్డి, వెక్కంటి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బంది కలిగించే మట్టితో కూడిన ఫ్లైఓవర్ వద్దు

పిల్లర్లతో కూడిన ఫ్లైఓవర్ ఎలివేటర్ కారిడార్ నిర్మించాలి మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

చౌటుప్పల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలో జాతీయరహదారి 65 విస్తరణలో భాగంగా నిర్మించ తలపెట్టిన మట్టితో కూడిన ఫ్లైఓవర్ కాకుండా పిల్లర్లతో కూడిన ఫ్లైఓవర్ ఎలివేటర్ కారిడార్ నిర్మించాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. చౌటుప్పల్ పట్టణంలో చేస్తున్న జాతీయ రహదారి విస్తరణ పనులను ఆదివారం ప్రభాకర్ రెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ప్రజలకు, ప్రయాణికులకు, వ్యాపారులకు ఇబ్బంది కలిగించే మట్టితో కూడిన బ్రిడ్జి నిర్మాణాన్ని నిరసిస్తూ జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, వ్యాపార రంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని చౌటుప్పల్ పట్టణంలో ఆర్ ఈ వాల్స్, వియూపి లు అవసరం లేదని, జాతీయ రహదారిపై పాత తహసిల్దార్ కార్యాలయం నుంచి వలిగొండ క్రాస్ రోడ్ విద్యుత్ సబ్ స్టేషన్ వరకు పూర్తిగా పిల్లర్లపై ఎలివేటెడ్ కారిడార్ (పిల్లర్ బ్రిడ్జ్) నిర్మించాలని, పట్టణంలో రాకపోకలకు అంతరాయం లేకుండా, వ్యాపార కార్యకలాపాలు సజావుగా సాగేందుకు, చౌటుప్పల్ బస్టాండ్ పరిసర ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా సరైన ప్లానింగ్‌తో రహదారి సౌకర్యాలు కల్పించాలని, అలా కాకుండా



ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా నిర్మాణాలు చేపడితే తాము అడ్డుకుంటామని మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, మున్సిపల్ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు సుర్వి మల్లేష్ గౌడ్, నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ కొయ్యడ శేఖర్, సిపిఎం నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, ఎండి పాష, బత్తుల శ్రీశైలం గౌడ్, తడక నర్సింహా, బీఆర్ఎస్ నాయకులు ఊడుగు మల్లేశం గౌడ్, ఎం దయాకరాచారి, సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, చిన్నం బాలరాజు, సురుకంటి శంకర్ రెడ్డి, కైరంకొండ వెంకట నరసయ్య, క్లాత్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నాటి శ్యాంప్రసాద్, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రతాపరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, వ్యాపారస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# చౌటుప్పల్‌లో ఘనంగా హిందూ సమ్మేళనం

దేశ రక్షణ, సనాతన ధర్మం కాపాడడం కోసం సంఘటితం కావాలి

చౌటుప్పల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లాచౌటుప్పల్‌లోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణ మైదానంలో ఆదివారం రాత్రి హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. సమితి అధ్యక్షుడు కె.వి.బి కృష్ణారావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. పూజ్యశ్రీ వాసుదేవానంద సరస్వతి స్వామీజీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రముఖ సామాజికవేత్త పర్వతం సంధ్యారాణి మహిళా వక్తగా పాల్గొని సమాజంలో నైతిక విలువల ప్రాధాన్యతను వివరించారు. ముఖ్య వక్తగా గ్రామ వికాస్‌కు చెందిన జిన్నా సత్యనారాయణ రెడ్డి పాల్గొని హిందుత్వం, ధర్మం,





సామాజిక బాధ్యతలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. సమాజంలో పరస్పర సహకారం, పంచభూతాల ఆరాధన, విలువలతో కూడిన జీవనం అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. ఆర్ఎస్ఎస్ సంస్థ వివిధ రంగాల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించే వేదికగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరి రక్షణ పై త్రినిటీ విద్యార్థులు ప్రదర్శనలు చేయగా, శ్రీ భావనారుషి భజన మండలి సభ్యులచే భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన ఉప మండల ప్రధాన కార్యదర్శి కోసనం రాంరెడ్డి, బడుగు శ్రీరాములు, హిందూ సమ్మేళన ఉప మండల కమిటీ ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్

నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్ 19 (ప్రభాతవార్త):



మండలంలోని ఇండ్ల కోటయ్య గూడెంలో ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ పోకల కృష్ణయ్య ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీ తంగమని, . సంఘ బంధం అధ్యక్షురాలు అంకతి నాగలక్ష్మి, బుచ్చి రాములు, రామరాజు, నార్ల కృష్ణ షకీన, అంకతి వెంకటేశ్వర్లు ఇండ్ల నరసింహ, రైతులు తదితరులు పాల్గొన్నారు

## మహిళా బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్

పాలకీడు ఏప్రిల్, 19, ప్రభాతవార్త



శుక్రవారం పార్లమెంటులో మహిళా బిల్లుని వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు ఇండి కూటమి మహిళా బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందకుండా 2/3 వ వంతు మెజారిటీ రాకుండా అడ్డుకోవడంలో కీలకపాత్ర వహించిన కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ చర్య మహిళా లోకంకి చేసిన ద్రోహం ఈ ద్రోహానికి నిరసనగా భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో మహిళ లోకం కాంగ్రెస్ పార్టీకి దాని మిత్ర పక్షాలైన ఇండియా కూటమికి తగిన బుద్ధి చెప్తారని, భారతీయ జనతా పార్టీ పాలకీడు మండల అధ్యక్షులు రమావత్ నరే నాయక్, ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సూరోజు ఉపేందర్ చారి, మండల సీనియర్ నాయకులు కుందూరు మట్టారెడ్డి, మండల నాయకులు మేకల శ్రీను, మండల ఉపాధ్యక్షులు బెజ్జం సైదులు, దళిత మోర్చా మండల మాజీ అధ్యక్షులు లంజపల్లి నాగరాజు, రాయి గోపాల్, లావుడియా రమేష్ తదితరులు పాల్గొని నిరసన తెలియజేశారు

## డీజీపీ శివధర్ రెడ్డిని కలిసిన నల్లగొండ జిల్లా పోలీసు అధికారులు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 19

తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డిని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవర్, డీఎస్పీ శివరాం రెడ్డి, నార్కట్‌పల్లి సీఐ నాగరాజు, ఎస్ఐ పి. విష్ణుమూర్తులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ శైలక్షేత్రంగా విరాజిల్లుతున్నటువంటి చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం మూలవిరాట్ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి చిత్రపటాన్ని డీజీపీకి అందజేశారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. జిల్లాకే తలమానికమైనటువంటి చెరువుగట్టు స్వామివారి చిత్రపటాన్ని తెలంగాణ రాష్ట్ర డిజిపి కి అందజేయడం పట్ల చెరువుగట్టు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు